ప్రజాశక్తి
బుధవారం 20 నవంబర్ 2024 5 అనంతపురం

ఆర్డీటీలో జరుగుతున్న ఫుట్‌బాల్ టోర్నీ

ప్రజలపై విద్యుత్ భారాలు దుర్మార్గం

◆ తక్షణం ప్రతిపాదనను ఉపసంహరించుకోవాలి ◆ సిపిఎం జిల్లా కార్యదర్శి వి.రాంభూపాల్

సమావేశంలో మాట్లాడుతున్న వి.రాంభూపాల్

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

విద్యుత్ ఛార్జీలను తగ్గిస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చాక ట్రూఅప్ పేరుతో ప్రజలపై కూటమి ప్రభుత్వం విద్యుత్ భారాలను మోపడం అత్యంత దుర్మార్గమైన చర్యని సిపిఎం జిల్లా కార్యదర్శి వి.రాంభూపాల్ విమర్శించారు. మంగళవారం నాడు గణేనాయక్ భవన్‌లో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి. శ్రీనివాసులు అధ్యక్షతన సిపిఎం జిల్లా కమిటీ నిర్వహించారు. ఈ సమయంలో విద్యుత్ భారాలపై చర్చించి అభ్యంతరాలను నియంత్రణ మండలి కార్యదర్శికి ఫ్యాక్స్ ద్వారా పంపారు. అనంతరం రాంభూపాల్ మాట్లాడుతూ 2023-24 సంవత్సరానికి ట్రూఅప్ ఛార్జీల ప్రతిపాదనలపై ఈనెల 4వ తేదీన బహిరంగ నోటిఫికేషన్ ద్వారా ప్రజల అభ్యంతరాలు, అభిప్రాయాలను ఏపీ విద్యుత్ నియంత్రణ మండలి కోరిందన్నారు. విద్యుత్ పంపిణీ సంస్థలు చేసిన ప్రతిపాదన వల్ల వినియోగదారులపై రూ.11,820 కోట్ల భారం పడుతుందన్నారు. 2023-24 సంవత్సరంలో వినియోగించుకున్న విద్యుత్‌పై యూనిట్ కు ప్రతినెలా అదనంగా 50 పైసల నుంచి రూ.2.50 వరకు భారం పడుతుందన్నారు. నెల రోజుల క్రితమే రూ.6,072 కోట్ల విద్యుత్ భారాలను మోపారన్నారు. విద్యుత్ భారాలు వేయమని ఎన్నికల ముందు కూటమి నేతలు ఇచ్చిన హామీకి విరుద్ధంగా భారాలు వేయడం సరికాదన్నారు. తక్షణం విద్యుత్ కంపెనీలు చేసిన ప్రతిపాదనలను ఉపసంహరించు కోవాలని డిమాండ్ చేశారు. గతంలో వైసిపి అమలు చేయడానికి ప్రయత్నించిన స్మార్ట్ మీటర్లను ప్రతిపక్షంలో విమర్శించిన తెలుగు దేశం, కూటమి నేతలు నేడు అదే విధానాన్ని కొనసాగిస్తున్నారని విమర్శించారు. స్మార్ట్ మీటర్లు ఏర్పాటును ప్రజల తరపున అడ్డుకుంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఓ.నల్లప్ప, ఎం.బాలరంగయ్య, ఎస్.నాగేంద్రకుమర్, వి.సావిత్రి, జిల్లా కమిటీ సభ్యులు వి.రామిరెడ్డి, రామాంజనేయులు, నాగమణి, నిర్మల, జగన్, అచ్యుత్, మల్లికార్జున, తరిమెల నాగరాజు, చంద్రశేఖర్ రెడ్డి, భాస్కర్, వెంకటనారాయణ, గోపాల్, ముత్తుజ, ఇర్ఫాన్, చంద్రిక, పరమేష్ పాల్గొన్నారు.

డిసెంబర్ 23, 24న సిపిఎం జిల్లా మహాసభలు

సిపిఎం జిల్లా మహాసభలు అనంతపురం నగరంలో డిసెంబర్ 23, 24వ తేదీల్లో నిర్వహించేందుకు ఆ పార్టీ జిల్లా కమిటీ నిర్ణయించింది. ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి శాఖ నుంచి అఖిలభారత స్థాయి వరకు మహాసభలు జరుపుకోవడం సిపిఎం అంతర్గత ప్రజాస్వామ్య పద్ధతి. ఇందులో భాగంగా జిల్లా మహాసభలను డిసెంబర్ 23, 24 తేదీల్లో అనంతపురం నగరంలో జరగనున్నాయి. రైతు, కార్మిక, ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తున్న సిపిఎం మహాసభల జయప్రదానికి నగర ప్రజలు సహకరించాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వి.రాంభూపాల్ కోరారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం వెనుకబడిన ప్రాంతాలపై వివక్షపూరిత వైఖరితో నిర్లక్ష్యం చేస్తోందన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంలో భాగస్వామిగా ఉన్న బిజెపి మతతత్వ భావాలను విస్తరింపజేసేందుకు అనేక ప్రయత్నాలు చేస్తోందన్నారు. వీటికి ప్రత్యామ్నాయంగా సిపిఎం రాజకీయ విధానాన్ని ప్రజల్లోకి తీసుకు వెళ్లడానికి కృషి చేయనున్నట్లు తెలియజేశారు.

ముగిసిన సంతోష్ ట్రోఫీ ఫుట్‌బాల్ టోర్నీ

గ్రూప్-జి నుంచి తమిళనాడు క్వాలిఫై

ప్రజాశక్తి-అనంతపురం

అనంతపురం ఆర్డీటీ క్రీడా మైదానంలో గత నాలుగు రోజులుగా జరుగుతున్న సంతోష్ ట్రోఫీ ఫుట్‌బాల్ టోర్నీ మంగళవారం నాడు ముగిసింది. టోర్నీ లీగ్ పోటీల్లో భాగంగా మంగళవరం నాడు ఆంధ్రప్రదేశ్, తమిళనాడుల జట్ల మధ్య మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్‌లో తమిళనాడు జట్టు 8-0 తేడాతో ఆంధ్రప్రదేశ్‌పై విజయం సాధించింది. సాయంత్రం కర్నాటక, అండమాన్ జట్ల మధ్య మ్యాచ్ జరిగింది. ఇందులో 11-0 గోల్స్ తేడాతో కర్నాటక జట్టు విజయం సాధించింది. సంతోష్ ట్రోఫీ గ్రూప్-జి ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన నేషనల్ టోర్నీలో తమిళనాడు జట్టు క్వాలిఫై అయ్యింది. ఈ జట్టు ఫైనల్ లెవల్‌కు చేరుకుంది. ఫైనల్ లెవల్ తెలంగాణలోని గచ్చిబౌలి స్టేడియంలో జరగనుంది. మ్యాచ్‌ను తిలకించేందుకు పెద్ద సంఖ్యలో ఫుట్‌బాల్ అభిమానులు ఆర్డీటీ స్టేడియంకు విచ్చేశారు. అనంతపురంలో సంతోష్ ట్రోఫీ విజయవంతం చేయడం కోసం సహాయ సహకారాలు అందించిన కలెక్టర్, జయింట్ కలెక్టర్, ఆర్డీటీ యాజమాన్యానికి ఫుట్‌బాల్ ప్రధాన కార్యదర్శి డ్యానియల్ ప్రదీప్ ధన్యవాదాలు తెలిపారు.

ధైర్య సాహసాలు మహిళ సొంతం

డాక్టర్ రాజేశ్వరి సి.పటేల్

.మహిళా దినోత్సవంలో మాట్లాడుతున్న డాక్టర్ పటేల్

ప్రజాశక్తి-పుట్టపర్తి అర్బన్

సౌమ్యతతో పాటు ధైర్య సాహసాలు మహిళల సొంతమని సత్యసాయి అనంతపురం క్యాంపస్ మాజీ డైరెక్టర్ రాజేశ్వరి సి.పటేల్ పేర్కొన్నారు. మంగళవారం ప్రశాంతి నిలయంలో భగవాన్ సత్యసాయి బాబా 99వ జయంతి వేడుకల్లో భాగంగా మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పుట్టపర్తి, అనంతపురం, బందావన్ సత్యసాయి మహిళా విద్యార్థులు సాయికుల్వంత్ హాల్ వరకు ర్యాలీగా కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ పటేల్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సత్యసాయి గత 30 ఏళ్ల క్రితం నవంబర్ 19న మహిళా దినోత్సవం నిర్వహించారన్నారు. అప్పటినుంచి ఏటా నవంబర్ 19న సత్యసాయి జయంతి వేడుకల్లో మహిళా దినోత్సవం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. అన్ని రంగాల్లో మహిళలు రాణించాలని సత్యసాయి ఆకాంక్షించారన్నారు. ఎంత ఎత్తుకు ఎదిగిన మహిళలు మన సంస్కృతి సాంప్రదాయాలు మరువకూడదన్నారు. మహిళలు తమ సామర్థ్యాన్ని గ్రహించడానికి స్వీయ అవగాహన అవసరమన్నారు. మహిళలు మరింత శక్తివంతమైన శక్తిగా ఎదగాలన్నారు. మహిళలు సమర్థవంతంగా తమ కుటుంబాలను నడుపుతూ అదే విధంగా తన దైనందిత కార్యక్రమాలలో క్రమశిక్షణగా మెలగడం మహిళలకే సొంతమన్నారు. నేటి సమాజానికి కూడా ఉపయోగపడే సత్యసాయి బోధనలు సత్యం, ధర్మం, ప్రేమ, శాంతి అర్థం చేసుకుని ప్రవర్తించాలన్నారు. అనంతరం సత్యసాయి మహాసమాధి సన్నిధిలో విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

పాపంపేట జడ్పీహెచ్ఎస్‌లో హాజరు పట్టికను పరిశీలిస్తున్న ఆర్‌జెడి

పాఠశాలలను తనిఖీ చేసిన ఆర్జేడీ

ప్రజాశక్తి -అనంతపురం

విద్యాశాఖ కడప ఆర్జేడీ శామ్యూల్ మంగళవారం జిల్లాకు వచ్చిన సందర్భంగా జిల్లా కేంద్రంలో రుద్రంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అన్ని తరగతి గదులను పరిశీలించారు. ఒక గదిలో విద్యార్థులు నేలపై కూర్చొని ఉండడాన్ని గమనించి ఎందుకు కింద కూర్చున్నారని ప్రధానోపాధ్యాయునితో ఆరా తీశారు. అనంతరం మండల ప్రాథమిక పాఠశాల, పాపంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కూడా తనిఖీ చేసి విద్యార్థులతో మాట్లాడారు. రికార్డులను పరిశీలించి పాఠశాలలో సమస్యలపై ఉపాధ్యాయులతో మాట్లాడారు.

డిసిఇబి సెక్రటరీగా గంధం శ్రీనివాసులు

ప్రజాశక్తి -అనంతపురం

డిఇఒతో గంధం శ్రీనివాసులు

అనంతపురం జిల్లా నూతన డిసిఇబి సెక్రెటరీగా కళ్యాణదుర్గం ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్ఎం గంధం శ్రీనివాసులు మంగళ వారం నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన డీఈవోను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు.

రుణాల మంజురు లక్ష్యాలను చేరుకోవాలి

కలెక్టర్ డా॥వి.వినోద్ కుమార్

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలకు సంబంధించి రుణాల మంజురు లక్ష్యాలను ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని, ఇందుకు జిల్లా అధికారులు, బ్యాంకర్లు సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ డా॥వి.వినోద్ కుమార్ ఆదేశించారు. జిల్లా పరిషత్ డిపిఆర్‌సి భవనంలో మంగళవారం నిర్వహించిన జిల్లా సంప్రదింపుల కమిటీ, జిల్లా స్థాయి సమీక్షా కమిటీ సమావేశంలో కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. ఆయా పథకాలకు సంబంధించి రుణాల మంజూరులో కేటాయించిన లక్ష్యానికి అనుగుణంగా పురోగతి సాధించాలన్నారు. ఈ ఏడాది కేటాయించిన లక్ష్యానికి మించి మరింత ముందుకు వెళ్లి బ్యాంకు లింకేజీలు చేపట్టాలని ఆదేశించారు. స్టాండప్ ఇండియా పథకం కింద గతేడాది 30 శాతం, ఈ ఏడాది ఇప్పటివరకు 40 శాతం మాత్రమే రుణాలు ఇచ్చారని, కేటాయించిన లక్ష్యానికి అనుగుణంగా అర్హులైన లబ్ధిదారులకు ఆయా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల కింద రుణాలను మంజూరు చేయాలని ఆదేశించారు. ఎల్డీఎం, డీఆర్డీఏ, మెప్మా పీడీలు బ్యాంకర్లతో వారం రోజుల్లోగా సమావేశాలు నిర్వహించి కేటాయించిన లక్ష్యాలను పూర్తిచేసేలా చూడాలన్నారు. కరువు మండలాల్లో రైతుల రుణాలను రీ షెడ్యూల్ చేసి, కొత్త రుణాలను ఇవ్వాలన్నారు. ఈ సమావేశంలో ఎల్‌డిఎం నర్సింగ్ రావు, డీఆర్డీఏ పీడీ ఈశ్వరయ్య, నాబార్డు ఏజిఎం అనురాధ, జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ, పశుసంవర్ధక శాఖ జెడి వెంకటస్వామి, జిల్లా ఉద్యాన శాఖ అధికారి నరసింహారావు, జిల్లా పరిశ్రమల శాఖ జెడ్ఎం శ్రీధర్, ఫిషరీష్ డిడి శ్రీనివాసనాయక్, డీపీవో నాగరాజునాయుడు, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ సారయ్య, మెప్మా పీడీ విశ్వజ్యోతితో పాటు వివిధ బ్యాంక్‌ల సీఈఓలు, మేనేజర్లు సిబ్బంది పాల్గొన్నారు.

ఇంజినీరింగ్ విభాగంలో మాయాజాలం

◆ తీవ్ర దుమారం రేపుతున్న ఇ1 గుమాస్తా రూ.67 లక్షల ఫైలు వ్యవహారం
◆ ఇ2 గుమాస్తా ఐడితో ఫైల్ కదలిక
◆ కార్పొరేషన్ ఇంజినీరింగ్ విభాగంలో కాసుల కక్కుర్తి..!

ప్రజాశక్తి-అనంతపురం కార్పొరేషన్

అనంతపురం మున్సిపల్ కార్పొరేషన్ ఇంజినీరింగ్ విభాగంలో ఇటీవల ఓ ఫైల్ ముందుకు నడిచిన వ్యవహారం ప్రస్తుతం తీవ్ర దుమార్గం రేపుతోంది. తనకు సంబంధం లేని ఫైల్‌ను సైతం ఇ1 గుమాస్తా కుళ్లాయప్ప అవుట్‌సోర్సింగ్ ఉద్యోగితో కలిసి రూ.67లక్షల స్కాం నడిపినట్లు ఉద్యోగ వర్గాల్లో జోరుగా చర్చ నడుస్తోంది. కార్పొరేషన్ పరిధిలో రూ.67 లక్షల స్పెషల్ గ్రాంట్ నిధులతో రహదారి నిర్మాణం పనులు జరిగాయి. ఇందుకు సంబంధించిన ఫైల్‌పై బడ్జెట్ ఇ2 గుమస్తా ఆశాబీ ఎంట్రీ చేయాల్సి ఉంది. ఆమెకు తెలియకుండానే ఇ1 గుమాస్తా కుళ్లాయప్ప అవుట్‌సోర్సింగ్ ఉద్యోగి శ్రీనివాసరెడ్డి సహాయంతో ఫైల్‌ను ముందుకు నడిపినట్లు తెలుస్తోంది. వర్క్ ఆర్డర్‌పై గుమాస్తా సంతకం లేకుండానే రెండు నెలల క్రితం ఫైలు ముందుకు పంపారు. తాజాగా పని పూర్తయిన ఫైలు సంబంధిత అధికారుల వద్దకు వచ్చింది. సంబంధిత గుమాస్తా ఆశాబీ అధీనంలో బడ్జెట్ రిజిస్టర్ ఉండగా ఆమె ప్రమేయం లేకుండానే ఫైల్‌పై బడ్జెట్ వేయటం గమనార్హం. ఆశాబీకి తెలియకుండానే ఆమె లాగిన్ ఐడి నుంచి ఫైల్‌ను ముందుకు నడపడడం చూస్తే ఇ1 గుమాస్తా, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగి పెద్ద తతంగమే నడిపినట్లు తెలుస్తోంది. బడ్జెట్లో ఎంట్రీ లేకపోవడం, సంతకాలు కూడా ఫైల్‌పై లేకుండానే గుమాస్తా, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగి కుమ్మక్కై నిధులు పక్కదోవ పట్టించేలా చేసిన విధానం ఆ విభాగం ఉద్యోగులను విస్మయానికి గురి చేస్తోంది. వారం క్రితం ఫైల్‌కు సంబంధించి పనులను చేయడానికి కుళ్లాయప్ప హడావుడి చేసినట్లు తెలుస్తోంది. ఫైలుకు సంబంధించి చివరి బిల్ ప్రొసీడింగ్ పేపర్ తయారు చేయాలంటే గుమస్తా కుళ్లాయప్పకు టైపింగ్ రాని కారణంగా అవుట్‌సోర్సింగ్ ఉద్యోగి శ్రీనివాస్ రెడ్డి సహాయం తీసుకున్నారు. ఈ సమయంలో ఆ ఫైల్ కుళ్లాయప్ప పరిధిలోకి రాదని ఇ2 సెక్షన్ పరిధిలోకి వస్తుందని సంబంధిత కాంట్రాక్టర్ వివరించినట్లు సమాచారం. ఇంటింటి సర్వే జియో ట్యాగింగ్‌కు నోడల్ ఆఫీసర్‌గా వెళు తున్నందున ఫైల్ పూర్వాపరాలు పరిశీలించి చెబుతానని ఆశాబీ కాంట్రాక్టర్‌కు తెలియజేశారు. ఈ క్రమంలో ఇటీవల ఫైళ్లను పరిశీలించగా రెండు నెలల క్రితం ఇ2 సీటు క్లర్క్‌గా ఉన్న శరత్ సంతకం సంబంధిత ఫైలుపై లేకపోవడంతో ఇందులో అక్రమాలు జరిగినట్లు అనుమానాలు వ్యక్తం అయ్యాయి. ప్రారంభం నుంచి ఫైలు సంబంధిత ఉద్యోగి ప్రమేయం లేకుండానే ఇ1 గుమాస్తా కుళ్లాయప్ప, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగ సహకారంతో గుమస్తాల సంతకాలు లేకుండానే ఫైల్ ముందుకు నడపడం, ఆ ఫైళ్ల కనీసం పరిశీలించకుండా ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు గుడ్డిగా సంతకాలు చేయడం చూస్తుంటే ఇంజినీరింగ్ విభాగంపైనా సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. ప్రస్తుతం కార్పొరేషన్‌లో ఈ రూ.67 లక్షల ఫైల్ వ్యవహారంపై పెద్ద చర్చ నడుస్తోంది. ఈ ఫైల్ ఒక్కటే కాకుండా చాలా వరకు ఇదే రీతిన కొందరు అధికారులకు తెలియకుండానే ముందుకు వెళ్తున్నాయనే విమర్శ ఉద్యోగ వర్గాల నుంచి వ్యక్తం అవుతోంది. ఉన్నతాధికారులు స్పందించి ఇంజినీరింగ్ అధికారులు ఫైళ్ల పరిశీలనపై నిఘా ఉంచాలని, ఇప్పటి వరకు బిల్లుల చేసిన వాటిపై విచారణ జరిపించి వాస్తవలు బహిర్గతం చేయాలనే భావన ఉద్యోగ వర్గాల నుంచి వ్యక్తం అవుతోంది.

రైతు, కార్మిక సమస్యలపై ఐక్య ఉద్యమం

26న కలెక్టరేట్ వద్ద మహాధర్నా

పోస్టర్లు విడుదల చేస్తున్న రైతు, కార్మిక సంఘాల నాయకులు

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

రైతు, కార్మిక సమస్యల పరిష్కారంపై ఐక్య ఉద్యమాలకు సిద్ధం అవుతున్నట్లు రైతు, కార్మిక సంఘాల నాయకులు తెలియజేశారు. నవంబర్ 20, 21న జిల్లాలో జీపు జాతా, 26న కలెక్టరేట్ వద్ద మహాధర్నాను జయప్రదం చేయాలని కోరుతూ మంగళవారం గణేనాయక్ భవన్‌లో ఇందుకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.నాగేంద్ర కుమార్, జిల్లా అధ్యక్షులు ఎం.నాగమణి, రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆర్.చంద్రశేఖర్ రెడ్డి, తరిమెల నాగరాజు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.భాస్కర్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి, వెంకటనారాయణ, అచ్యుత్, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతాంగం, కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయలేదన్నారు. మోడీ ప్రభుత్వం ఢిల్లీ రైతాంగ ఉద్యమం సందర్భంగా లిఖితపూర్వకంగా ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు. కార్పొరేట్ కంపెనీలకు లాభాలు కట్టబెట్టేందుకు రైతాంగం, కార్మికులు, ప్రజలపై భారాలు వేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్మిక, కర్షక ఐక్యతతో ఈనెల 26న రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు హెచ్చరిక నోటీసులు జారీ చేస్తూ చలో కలెక్టరేట్ మహాధర్నా నిర్వహిస్తున్నామని తెలియజేశారు. మహా ధర్నాను జయప్రదం చేయాలని కోరుతూ జిల్లా వ్యాప్తంగా ఈనెల 20, 21వ తేదీల్లో జీపు జాతాను గ్రామగ్రామాన నిర్వహించనున్నట్లు తెలియజేశారు.

జిల్లా వ్యాప్తంగా జీపుజాత

రైతు, కార్మిక సమస్యల పరిష్కారం కోరుతూ ఈ నెల 26వ తేదీన కలెక్టరేట్ వద్ద చేపట్టిన మహాధర్నాను విజయవంతం చేయాలని కోరుతూ ఈ నెల 20వ తేదీ అనంతపురం నగరంలోని ఉదయం 9.30 గంటలకు జీపుజాత ప్రారంభం కానుంది. అదే రోజు రాప్తాడు, ఆత్మకూరు, కళ్యాణదుర్గం, రాయదుర్గం, కనేకల్, ఉరవకొండ, వజ్రకరూరు, గుంతకల్లు గ్రామాల్లో పర్యటించనుంది. 21వ తేదీ ఉదయం 8-30 గంటలకు గుత్తిలో ప్రారంభం అయిన జాత పామిడి, పెద్దవడుగూరు, యాడికి, తాడిపత్రి, పుట్లూరు, నార్పల, శింగనమల, బుక్కరాయసముద్రంలో సాయంత్రం 6 గంటలకు ముగియనుంది.

15లోపు రైతులు పంటల బీమా ప్రీమియం చెల్లించాలి

జిల్లా వ్యవసాయ అధికారిణి యు.ఉమామహేశ్వమ్మ

ప్రజాశక్తి-అనంతపురం

జిల్లాలో పంటలు సాగు చేసిన రైతులు వచ్చేనెల 15వతేదీలోపు పంటల బీమా ప్రీమియం చెల్లించాలని జిల్లా వ్యవసాయ అధికారిణి యు.ఉమామహేశ్వరమ్మ తెలిపారు. అనంతపురం మండల వ్యవసాయ అధికారిణి జె.శశికళ అధ్యక్షతన మంగళవారం స్థానిక కృషిభవన్‌లో కౌలురైతుల అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2024-25 సంవత్సరానికి రబీ సీజన్ నుంచి ప్రతి రైతూ బీమా ప్రీమియాన్ని చెల్లించుకోవాలన్నారు.కాగా కౌలు గుర్తింపు కార్డు పొందిన రైతులు సమీప బ్యాంకులో రుణం తీసుకోవచ్చన్నారు. ఈ విషయాన్ని రైతు సేవాకేంద్రాల సిబ్బంది రైతులకు తెలియజేయాలన్నారు. అనంతపురం వ్యవసాయ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు ఎం.రవి మాట్లాడుతూ రైతులు సాగు చేసిన పంటను తప్పనిసరిగా నమోదు చేయించుకోవాలన్నారు. ఇకపోతే అన్నదాత సుఖీభవ పథకానికి కౌలు రైతులు కూడా అర్హులన్నారు. ఈ కార్యక్రములో వ్యవసాయ విస్తరణ అధికారులు బి.మురళీకృష్ణ, అలేఖ్య, జిల్లా వ్యవసాయ అధికారి కార్యాలయ సాంకేతిక వ్యవసాయ అధికారిణి సునీత, తదితరులు పాల్గొన్నారు.

సుబ్బరాయసాగర్ డ్యాం షట్టర్ వద్ద లీకేజీ

వృథాగా పోతోన్న నీరు-పట్టించుకోని అధికారులు-ఆందోళనలో రైతులు

ప్రజాశక్తి-పుట్లూరు

లీకేజీ కారణంగా వృథాగా పోతున్న నీరు

మండలంలోని సుబ్బరాయసాగర్ డ్యాంకు లీకేజీలు ఏర్పడుతున్నాయి. దీంతో ఎప్పుడేం జరుగుతుందో అని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సుబ్బరాయ సాగర్ డ్యాం నిండిన తర్వాత పుట్లూరుతోపాటు కోమటికుంట్ల, గరుగుచింతలపల్లి చెరువులు, యల్లనూరు మండలంలోని బొప్పేపల్లి చెరువుకు నీరు విడుదల చేయాల్సి ఉంది. ఈనేపథ్యంలో హెచ్చెల్సీ అధికారుల నిర్లక్ష్యం కారణంగా డ్యాం షట్టర్ వద్ద నీరు లీకేజీ అవుతోంది. షెటర్లకు మరమ్మతులు చేయాల్సి ఉండగా మరమ్మతులు చేయకుండా ఏ ఓ షెట్టర్‌కు గోడ కట్టారు. మరో షెట్టర్ నుంచి నీరు లీకేజీ అవుతోంది. పదినెలల నుంచి సుబ్బరాయుడు సాగర్‌లో నీరు లేదు. డ్యాం ఖాళీగా ఉన్నప్పుడు మరమ్మతులు చేయాల్సిన అధికారులు పట్టించుకోలేదు. ఈనేపథ్యంలో షట్టర్ వద్ద నీరు లేకేజీ అవుతుండటంతో నీరు వృథాగా పోతోంది. ఈంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి షట్టర్ వద్ద లీకేజీ అరికట్టాలని రైతులు, ప్రజలు కోరుతున్నారు.

జీవో 36 ప్రకారం వేతనాలు చెల్లించాలి

కమిషనర్‌కు మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికుల వినతి

ప్రజాశక్తి-అనంతపురం కార్పొరేషన్



కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న యూనియన్ నాయకులు

మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికులకు జీవో 36 ప్రకారం వేతనాలు చెల్లించాలని సిఐటియు అనుబంధ మున్సిపల్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు కె.నాగభూషణ డిమాండ్ చేశారు. ఈమేరకు మంగళవారం స్థానిక కార్యాలయంలో సిఐటియు ఆధ్వర్యంలో కమిషనర్ నాగరాజుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనంతపురం నగరపాలక సంస్థలో దశాబ్దాల తరబడి పని చేస్తున్న ఇంజినీరింగ్ కార్మికులపై ప్రభుత్వాలు చిన్నచూపు చూడటం మంచిది కాదన్నారు. కార్మికులు రాత్రనకా.. పగలనకా పండగలతో సంబంధం లేకుండా.. సెలవలు లేకుండా అత్యవసర సేవలు చేస్తున్నారన్నారు. అయినా కనీస వేతనం అమలు చేయడం లేదన్నారు. కార్మికులు చాలీచాలని వేతనాలతో కుటుంబ భారాలు మోస్తూ పిల్లలు కూడా చదివించుకోలేని దుస్థితిలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కావున ప్రభుత్వం స్పందించి జీవో 36 ప్రకారం వేతనాలు చెల్లించాలని కోరారు. ఇందుకు కమిషనర్ స్పందిస్తూ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇంజినీరింగ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మల్లికార్జున, సంజీవరాయుడు, అనంతపురం నగర అధ్యక్ష, కార్యదర్శులు ఓబుళపతి, మురళి, కోశాధికారి పోతులయ్య, దాదాపు 40 మంది కార్మికులు పాల్గొన్నారు.

పనిముట్లు ఇవ్వకుంటే ఎలా పని చేస్తారు..

మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు పనిముట్లు ఇవ్వకుంటే ఎలా పని చేస్తారని సిఐటియు నాయకులు ప్రశ్నించారు. పనిముట్లతోపాటు సమస్యలు పరిష్కరించాలని లేనిపక్షంలో విధులను బహిష్కరిస్తామని మంగళవారం స్థానిక కార్యాలయంలో కమిషనర్ నాగరాజును కలిసి విన్నవించారు. ఈ సందర్భంగా మున్సిపల్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కె.నాగభూషణం మాట్లాడుతూ రెగ్యులర్ కార్మికులకు మూడేళ్ల సరెండర్ లీవులు, యూనిఫాం, చెప్పులు, కొబ్బరి నూనె ఇవ్వాలని పలుమారు వినతిపత్రాలు సమర్పించినా పట్టించుకోలేదన్నారు. బుధవారంలోగా సమస్యలు పరిష్కరించకుంటే 21వ తేదీ నుంచి ఆరుసర్కిళ్లలో మస్టర్ పాయింట్ దగ్గర అటెండెన్స్‌కు హాజరై విధులు బహిష్కరిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌సిఎఫ్ అధ్యక్షులు నల్లప్ప, వెంకటేశు రెగ్యులర్ అధ్యక్షులు ఎల్.ముతురాజు, ఉపాధ్యక్షులు లక్ష్మీనారాయణ, నగర కార్యదర్శి సాకే తిరుమలేశు , కోశాధికారి లక్ష్మీనరసమ్మ, నాగేంద్ర, రేణు ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
www.prajasakti.com

IN THE COURT OF THE PRL.DISTRICT JUDGE, ANANTHAPURAMU
E.P.No: 515/2023 in A.A.No:196/2020
Between:
M/s Shriram Finance Ltd. Guntakal Branch Rep.by its spl. power of Attorney/Authorized Signatory G.Raghavendra **...Decree Holder**
And
1.Dudekula Ismail, S/o.Dudekula Lalu Swamy, D.No.5-6, Katavari Veedhi, Vajrakarurv.Mandal, Anantapur District.
2.Kumba gonda virupakshi, S/o.Kumba Gonda Linganna, D.No.6-91, Patta vari street, Vajrakarur Mandal, Anantapur District. **...Judgement Debtors**
వేలం ప్రకటన
అర్జీదారుడు తన ఇ.పి.మొత్తమును రాబట్టుటకు జె.డి.ఆర్.యస్.కు సంబంధించిన ఈ క్రింది షెడ్యూలు దాఖల ఆస్తిని పై తెలిపిన కోర్టులో వేలమునకు తెచ్చి యున్నారు.వేలములో పాల్గొనదలచి వారు 05/12/2024వ తేది ఉదయం 10:30 గం॥లకు పై కోర్టులో హాజరై కోర్టు షరతులకు లోబడి వేలములో పాల్గొనవచ్చును.
SCHEDULE
The property situated within the limits of Vajrakarur or Vajrakarur Village, within the SRO of Uravakonda and RD of Ananthapuramu.The details are furnished hereunder.

S.NO.	Sy.No	EXTENT
1.	499	2.67 Acres
2.	830	

Bounded By : Survey Number 499&830. **East**: Vanka **West**: Sivareddy Land **North**: Balasa Ramanna Land **South**: Rastha
D.Hr.వాల్యు రూ.2,00,000/-
అమీన వాల్యు రూ.10,68,000/-
(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
A.PRABHAKAR REDDY, Advocate, Ananthapuramu. Cell:9441380404

IN THE COURT OF THE PRL.DISTRICT JUDGE, ANANTHAPURAMU
E.P.No: 460/2023 in A.A.No:848/2020
Between:
M/s Shriram Finance Ltd. Guntakal Branch Rep.by its spl. power of Attorney/Authorized Signatory G.Raghavendra **...Decree Holder**
And
1. B.Chinna Vannurswamy, S/o.B.Obanna, Aged about 35 years, Hindu, D.No.2-122 BC.Colony, Vidapanakal, Anantapur Dist.
2.Surendra Palthuru, S/o.Ramanjineyulu, aged About 30 years, Hindu, D.No.4-31, BC.Colony Vidapanakal, Ananthapur, Dist. **...Judgement Debtors**
వేలం ప్రకటన
అర్జీదారుడు తన ఇ.పి.మొత్తమును రాబట్టుటకు జె.డి.ఆర్.యస్.కు సంబంధించిన ఈ క్రింది షెడ్యూలు దాఖల ఆస్తిని పై తెలిపిన కోర్టులో వేలమునకు తెచ్చి యున్నారు.వేలములో పాల్గొనదలచి వారు 03/12/2024వ తేది ఉదయం 10:30 గం॥లకు పై కోర్టులో హాజరై కోర్టు షరతులకు లోబడి వేలములో పాల్గొనవచ్చును.
SCHEDULE
The property situated within the limits of Vidapanakal or Vidapanakal Village within the S.R.O. of Uravakonda and RD of Ananthapuramu. The details are furnished hereunder.

S.NO.	Sy.No	EXTENT
1.	21-D	4- Acres Built

Bounded By : **East**: In Same No. D.Schedule B.Chinna Vannurswamy Share Land, **West**: In Same No. D.Schedule B.Obulesh, **North**: Land of Sri Kandle Gowramma Inam **South**: Chelagurki Vandla Bhoomi.
D.Hr.వాల్యు రూ.2,20,000/-
అమీన వాల్యు రూ.40,00,000/-
(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
A.PRABHAKAR REDDY, Advocate, Ananthapuramu. Cell:9441380404

IN THE COURT OF THE FIRST ADDL.JUNIOR CIVIL JUDGE: ANANTHAPURAMU
O.S. No:222/2024
Between:
Canara Bank.(Rep by its authorized officer, Y. Obula Reddy, Branch Manager, Canara Bank, Old Town Branch, Ananthapuramu). **...Plaintiff**
And
M/s Mueez Mahila Podupu Sangam, Rep. by its Members Matta Sarojamma President and Others **...Defendants**
Notice to Defendant No:5,6,8,9 &10
D5.S. Jabeena W/o S. Mastan, Residing at D.No. 28-346, Boya Street, Ananthapuramu
D6. T. Radha W/o Suri, Residing at D.No. 28-248, Boya Street, Ananthapuramu.
D8. Sake Pyari W/o Sake Fakruddin, Residing at D.No.2/283, Boya Street, Ananthapuramu.
D9. Boya Shanthamma W/o B. Veeranna, Residing at D.No. 12-265, 2nd Cross, Sai Nagar, Ananthapurarnu.
D10. Shaik Zareena W/o Shaik Subhan, Residing at D.No. 25/126, Vadlabanda Street, Old Town, Ananthapuramu.
పై నెంబరు కేసులో ప్రతివాదులు అయిన మీ హాజరు నిమిత్తము 10-02-2025వ తేది ఉదయం 10:30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వయంగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.
(కోర్టు ఉత్తర్వుల మేరకు)
K.Ramesh Babu, Advocate, Ananthapuram. Cell; 9398549442.

IN THE COURT OF THE IInd ADDL. JUNIOR CIVIL JUDGE, ANANTHAPURAMU.
O.S.No:143/2023
Between:
Uco Bank Rep.by its Branch Manager, Raju Road, Ananthapuramu **...Plaintiff**
And
T.Krisha Murthy and another **...Defendents**
Notice To Defendant No :1&2
D1:T.Krisha Murthy S/o T.Lakshman Murthy,
D2:T.Lakshman Murthy
Both are R/of D.No:17/554, Neeruganti Street, Old Town, Anantapuramu.
పై నెంబరు కేసులో ప్రతివాదులు అయిన మీ హాజరు నిమిత్తము 10/12/2024వ తేది ఉదయం 10:30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వయంగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.
(కోర్టు ఉత్తర్వుల మేరకు)
T.RAJARAM, Advocate, Ananthapuramu. Cell No.9440286323

IN THE COURT OF THE IInd ADDL. JUNIOR CIVIL JUDGE, ANANTHAPURAMU.
O.S.No:819/2023
Between:
Uco Bank Rep.by its Branch Manager, Raju Road, Ananthapuramu **...Plaintiff**
And
T.M.Kalpana **...Defendent**
Notice To Defendant
To:
T.M.Kalpana D/o T.M.Siva Kumar, R/of D.No:13-65, DCMS Road, Anantapuramu.
పై నెంబరు కేసులో ప్రతివాది అయిన మీ హాజరు నిమిత్తము 10/12/2024వ తేది ఉదయం 10:30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వయంగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.
(కోర్టు ఉత్తర్వుల మేరకు)
T.RAJARAM, Advocate, Ananthapuramu. Cell No.9440286323

IN THE COURT OF THE IInd ADDL.JUNIOR CIVIL JUDGE: ANANTHAPURAMU
O.S. No:268/2023
Between:
Canara Bank.(Rep by its authorized officer, T.Venkata Reddy, Branch Manager, Canara Bank, Clock Tower Branch, Ananthapuramu). **...Plaintiff**
And
M/s Somu Enterprises P.Somasekhar Reddy, Partner Ananthapuramu and others **...Defendants**
Notice to Defendant No:5.
D5: P.Venkata Swamy C/o P.Chennamma, R/of D.No:18-1-469, Venugopal Nagar, Ananthapuramu.
పై నెంబరు కేసులో ప్రతివాది అయిన మీ హాజరు నిమిత్తము 20-12-2024వ తేది ఉదయం 10:30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వయంగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.
(కోర్టు ఉత్తర్వుల మేరకు)
K.Ramesh Babu, Advocate, Ananthapuram. Cell; 9398549442.

IN THE COURT OF THE IIIrd ADDL.JUNIOR CIVIL JUDGE:(Excise Court) ANANTHAPURAMU
O.S. No:1648/2023
Between:
Canara Bank.(Rep by its authorized officer, M.Ramesh, Branch Manager, Canara Bank, Singanamala Branch, Ananthapuramu). **...Plaintiff**
And
Maila Narayana Swamy and another **...Defendants**
Notice to Defendant No:1.
D1: Maila Narayana Swamy S/o M.Bala Erukulappa, R/of D.No:2-58, Rekulakunta, Bukkarayasamudram Mandal, Ananthapuramu Dist.
పై నెంబరు కేసులో ప్రతివాది అయిన మీ హాజరు నిమిత్తము 10-12-2024వ తేది ఉదయం 10:30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వయంగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.
(కోర్టు ఉత్తర్వుల మేరకు)
K.Ramesh Babu, Advocate, Ananthapuram. Cell; 9398549442.

IN THE COURT OF THE IIIrd ADDL.JUNIOR CIVIL JUDGE:(Excise Court) ANANTHAPURAMU
O.S. No:835/2023
Between:
Canara Bank.(Rep by its authorized officer, B.Venkateswara Rao, Branch Manager, Canara Bank, Sarada Nagar Branch, Ananthapuramu). **...Plaintiff**
And
B.Sai Sudha and another **...Defendants**
Notice to Defendant No:1 & 2.
D1: B.Sai Sudha W/o B.Surya Babu,
D2:B.Surya Babu S/o B.Seetharamaih,
Both are R/of D.No:13-1-547, Revenue Colony, Ananthapuramu.
పై నెంబరు కేసులో ప్రతివాదులు అయిన మీ హాజరు నిమిత్తము 22-01-2025వ తేది ఉదయం 10:30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వయంగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.
(కోర్టు ఉత్తర్వుల మేరకు)
K.Ramesh Babu, Advocate, Ananthapuram. Cell; 9398549442.

IN THE COURT OF THE Ist ADDL.JUNIOR CIVIL JUDGE: ANANTHAPURAMU
O.S. No:571/2023
Between:
Canara Bank.(Rep by its authorized officer, M.Ramesh, Branch Manager, Canara Bank, Singanamala Branch, Ananthapuramu). **...Plaintiff**
And
P.Thirupalu and another **...Defendants**
Notice to Defendant No:1 & 2.
D1: P.Thirupalu S/o Narayana, R/of Sodanapalli Village, Singanamala Mandal, Ananthapuramu Dist.
D2: J.Peddaiah S/o J.Nagappa, R/of Jalalpuram Village, Singanamala Mandal, Ananthapuramu Dist.
పై నెంబరు కేసులో ప్రతివాదులు అయిన మీ హాజరు నిమిత్తము 28-01-2025వ తేది ఉదయం 10:30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వయంగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.
(కోర్టు ఉత్తర్వుల మేరకు)
K.Ramesh Babu, Advocate, Ananthapuram. Cell; 9398549442.

IN THE COURT OF THE IInd ADDL.JUNIOR CIVIL JUDGE: ANANTHAPURAMU
O.S. No:1445/2023
Between:
Canara Bank.(Rep by its authorized officer, M.Ramesh, Branch Manager, Canara Bank, Singanamala Branch, Ananthapuramu). **...Plaintiff**
And
Gutti Nagaraju and others **...Defendants**
Notice to Defendant No:1
D1: Gutti Nagaraju S/o P.Rami Reddy, R/at Karnapudiki, Venkatampalli, Narpala Mandal, Ananthapuramu Dist.
పై నెంబరు కేసులో ప్రతివాది అయిన మీ హాజరు నిమిత్తము 05-12-2024వ తేది ఉదయం 10:30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వయంగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.
(కోర్టు ఉత్తర్వుల మేరకు)
K.Ramesh Babu, Advocate, Ananthapuram. Cell; 9398549442.

IN THE COURT OF THE IInd ADDL.JUNIOR CIVIL JUDGE: ANANTHAPURAMU
O.S. No:613/2024
Between:
Canara Bank.(Rep by its authorized officer, T.Venkata Reddy, Branch Manager, Canara Bank, Main Branch-2, Ananthapuramu). **...Plaintiff**
And
Kuruba Veeranjaneyulu and another **...Defendants**
Notice to Defendant No:1&2
D1:Kuruba Veeranjaneyulu S/o K.Anjaneyulu, R/at D.No:6-11-1 Nandamuri Nagar, Kalyanadurgam Road, Ananthapuramu.
D2:K.Adhinarayana S/o K.Naganna, R/at D.No:4/364, Kalyanadurgam Road, Ananthapuramu.
పై నెంబరు కేసులో ప్రతివాదులు అయిన మీ హాజరు నిమిత్తము 05-12-2024వ తేది ఉదయం 10:30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వయంగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.
(కోర్టు ఉత్తర్వుల మేరకు)
K.Ramesh Babu, Advocate, Ananthapuram. Cell; 9398549442.

IN THE COURT OF THE IInd ADDL.JUNIOR CIVIL JUDGE: ANANTHAPURAMU
O.S. No:952/2023
Between:
Canara Bank.(Rep by its authorized officer, Anke Kiran Kumar, Sr. Manager, Canara Bank, SME Branch Ram Nagar, Ananthapuramu). **...Plaintiff**
And
M/s Elite ECO Products, Rep. by its Prop: Ayyavala Padma **...Defendant**
Notice to Defendant
To:
M/s Elite ECO Products, Rep. by its Prop: Ayyavala Padma W/o Manohara, Ramachandrappa R/of D.No:28/R/547, Housing Bourd, Ananthapuramu.
పై నెంబరు కేసులో ప్రతివాది అయిన మీ హాజరు నిమిత్తము 04-12-2024వ తేది ఉదయం 10:30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వయంగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.
(కోర్టు ఉత్తర్వుల మేరకు)
K.Ramesh Babu, Advocate, Ananthapuram. Cell; 9398549442.

CHANGE OF NAME
I, Mungamuru Padmamalini(Old name), D/o Mungamuru Mallikarjuna Rao, residing at Plot No.260, SV Homes, JNTU Road, Anantapur hereby declare that I 've changed my name to **PUTTAPARTHY THIRUMALA PADMAMALINI** (New Name), W/o PUTTAPARTHI THIRUMALA KRISHNA effective immediately for all future purposes.

CHANGE OF NAME
I, Pottaparthy Thirumala Krishna (Old Name), S/o PT Venugopal, residing at Plot No.260, SV Homes, JNTU Rod, Anantapur here by declare that I've changed my name to **PUTTAPARTHY THIRUMALA KRISHNA** (New Name) effective immediately for all future purposes.

IN THE COURT OF THE IInd ADDL.JUNIOR CIVIL JUDGE: ANANTHAPURAMU
O.S. No:1999/2023
Between:
Canara Bank.(Rep by its authorized officer, D.Venkata Subbaiah, Branch Manager, Canara Bank, Rapthadu Branch, Rapthadu Mandal), **...Plaintiff**
And
M.Ameer **...Defendant**
Notice to Defendant
To:
M.Ameer S/o M.Rashee Sab, R/at D.No:7-28, Rapthadu, Ananthapuramu Dist.
పై నెంబరు కేసులో ప్రతివాది అయిన మీ హాజరు నిమిత్తము 09-12-2024వ తేది ఉదయం 10:30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వయంగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.
(కోర్టు ఉత్తర్వుల మేరకు)
K.Ramesh Babu, Advocate, Ananthapuram. Cell; 9398549442.

IN THE COURT OF THE IInd ADDL.JUNIOR CIVIL JUDGE: ANANTHAPURAMU
O.S. No:512/2024
Between:
Canara Bank.(Rep by its authorized officer, D.Venkata Subbaiah, Branch Manager, Canara Bank, Rapthadu Branch, Rapthadu Mandal), **...Plaintiff**
And
Mulakaledu Sunitha **...Defendant**
Notice to Defendant
To:
Mulakaledu Sunitha W/o K.Bharath Kumar, R/of D.No:3-71, Linganapalli, Bommeparthy Post, Rapthadu Mandal, Ananthapuramu Dist.
పై నెంబరు కేసులో ప్రతివాది అయిన మీ హాజరు నిమిత్తము 26-11-2024వ తేది ఉదయం 10:30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వయంగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.
(కోర్టు ఉత్తర్వుల మేరకు)
K.Ramesh Babu, Advocate, Ananthapuram. Cell; 9398549442.

IN THE COURT OF THE IIIrd ADDL.JUNIOR CIVIL JUDGE: (Excise Court) ANANTHAPURAMU
O.S. No:650/2024
Between:
Canara Bank.(Rep by its authorized officer, Y.Obula Reddy, Branch Manager, Canara Bank, Old Town Branch, Ananthapuramu), **...Plaintiff**
And
M/s Aruna Mahila Podupu Sangam Rep.by its Members Sake Sivamma President and others **...Defendants**
Notice to Defendant No:8.
D8: Sake Nandu W/o Sake Madhu, R/at D.No:19-3-149, Rani Nagar, Ananthapuramu.
పై నెంబరు కేసులో 8వ ప్రతివాది అయిన మీ హాజరు నిమిత్తము 23-12-2024వ తేది ఉదయం 10:30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వయంగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.
(కోర్టు ఉత్తర్వుల మేరకు)
K.Ramesh Babu, Advocate, Ananthapuram. Cell; 9398549442.

IN THE COURT OF THE IInd ADDL.JUNIOR CIVIL JUDGE: ANANTHAPURAMU
O.S. No:1473/2023
Between:
Canara Bank.(Rep by its authorized officer, D.Venkata Subbaiah, Branch Manager, Canara Bank, Rapthadu Branch, Rapthadu Mandal), **...Plaintiff**
And
P.Narasimha Reddy **...Defendant**
Notice to Defendant
To:
P.Narasimha Reddy S/o P.Narasimha Reddy, R/at Ayyavarapalli Village, Rapthadu Mandal, Ananthapuramu Dist.
పై నెంబరు కేసులో ప్రతివాది అయిన మీ హాజరు నిమిత్తము 17-12-2024వ తేది ఉదయం 10:30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వయంగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.
(కోర్టు ఉత్తర్వుల మేరకు)
K.Ramesh Babu, Advocate, Ananthapuram. Cell; 9398549442.

IN THE COURT OF THE IInd ADDL.JUNIOR CIVIL JUDGE: ANANTHAPURAMU
O.S. No:236/2024
Between:
Canara Bank.(Rep by its authorized officer, Y. Obula Reddy, Branch Manager, Canara Bank, Old Town Branch, Ananthapuramu). **...Plaintiff**
And
M/s Baba Mahila Podupu Sangam, Rep. by its members S.Munthaz President and Others **...Defendants**
Notice to Defendant No:1,2,3,4,5,6,7,8,9 &10
D1. S. Munthaj W/o S. Bashir, Residing at D.No. 28-4-123, Buddappa Nagar, Ananthapuramu.
D2. V. Padmavathi W/o Renuka Prasad, Residing at D.No. 28-8-6, Buddappa Nagar, Ananthapuramu.
D3. S. Farida W/o Mahaboob Basha, Residing at D.No. 12-265,Gandhi Bazar, Ananthapuramu.
D4. K. Sarada W/o Seeta Ramarao, Residing at D.No. 20-101, Nalbanda Street, Uma Nagar, Ananthapuramu.
D5. A. Kamalamma W/o A. Shankar, Residing at D.No. 22-410, Boya Street, Ananthapuramu.
D6. S. Beebi W/o Khalandar, Residing at D.No. 12-267, Gandhi Bazar, Ananthapuramu.
D7. S. Hussain Bee W/o Vannur Sab, Residing at D.No. 27-107- B, Ashok Nagar, Ananthapuramu.
D8. Shameem W/o Mahaboob Basha, Residing at D.No. 27-104, Ashok Nagar, Ananthapuramu.
D9. Mounika D/o Sreeramulu, Residing at D.No. 27-114, Ashok Nagar, Ananthapuramu.
D10. Peddakka W/o Errappa, Residing at D.No. 27-125, Ashok Nagar, Ananthapuramu.
పై నెంబరు కేసులో ప్రతివాదులు అయిన మీ హాజరు నిమిత్తము 17-12-2024వ తేది ఉదయం 10:30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వయంగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.
(కోర్టు ఉత్తర్వుల మేరకు)
K.Ramesh Babu, Advocate, Ananthapuram. Cell; 9398549442.

ప్రభుత్వమే స్టడీ సెంటర్లను ఏర్పాటు చేయాలి

యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వి.కోటేశ్వరప్ప

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

ప్రతి గ్రామంలో ప్రభుత్వమే స్టడీ సెంటర్లు ఏర్పాటు చేసి విద్యా ప్రమాణాల మెరుగుకు చర్యలు తీసుకోవాలని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వి.కోటేశ్వరప్ప మంగళవారం ఒక ప్రకటనలో సూచించారు. కరోనా తర్వాత విద్యార్థులు తమ ఇళ్లలో చదవడం, రాయడం, నేర్చుకోవడం వంటివాటిపై శ్రద్ధ చూపడం లేదని తల్లిదండ్రులు చెబుతున్నారన్నారు. ఈనేపథ్యంలో గ్రామాల్లో ప్రభుత్వం స్టడీ సెంటర్లు ఏర్పాటు చేస్తే వారి విద్యా ప్రమాణాలు మెరుగు పడతాయన్నారు. అలాగే ఏక్కడో దూరంగా చదివే వారు కూడా తిరిగి స్వగ్రామాలకు చేరు అవకాశం ఉంటుందన్నారు. అలాగే పాఠశాల్లో రెండు మీడియంలు ఏర్పాటు చేస్తే విద్యార్థులే ఏ మీడియం చేరుతారో నిర్ణయించుకుంటారన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో కంప్యూటర్‌కు ప్రాధాన్యత ఉన్నందున ఒక సబ్జెక్టు కేటాయించి ప్రత్యేక ఉపాధ్యాయుడిని నియమించాలని కోరారు

అటవీ, వన్యప్రాణుల సంరక్షణకు కృషి

అటవీ శాఖ అధికారి జి.విగ్నేష్



ప్రజాశక్తి-అనంతపురం

జిల్లాలోని అటవీ సంరక్షణతోపాటు వన్యప్రాణుల సంరక్షణకు కృషి చేయనున్నట్లు నూతనంగా బాధ్యతలు చేపట్టిన అటవీశాఖ అధికారి జి.విగ్నేష్ అప్పావు తెలిపారు. ఈ సందర్భంగా ప్రజాశక్తితో ఆయన మాట్లాడుతూ జిల్లాలోని మూడు రేంజ్‌ల పరిధిలోని అటవీ, వన్యప్రాణుల సంరక్షణకు క్షేత్రస్థాయి ప్రణాళికలతో కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. తాను 2018 మ్యాచ్‌కు చెంది, ఇప్పటి వరకూ శ్రీశైలం ప్రాంతంలో ఫారెస్ట్ ఆఫీసర్‌గా, మార్కాపూర్ ప్రాజెక్ట్ టైగర్ ప్రాంతంలో డిప్యూటీ డైరెక్టర్ విధులు నిర్వహించినట్లు తెలిపారు. ప్రస్తుతం అనంతపురం బాధ్యతలు తీసుకోవడం సంతోషకరంగా ఉందన్నారు. ప్రధానంగా జిల్లాలో చిట్టి అడుగులు, వన్య ప్రాణులు సంరక్షణతోపాటు ప్రజలను ఆకర్షించే విధంగా నగరం వనాలు, అటవీ ప్రాంతాలను తీర్చిదిద్దనున్నట్లు తెలిపారు.

విద్యార్థుల సమయానికి అనుగుణంగా బస్సులు నడపాలి

ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఓతూరు పరమేష్



ధర్నా చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు, విద్యార్థులు

ప్రజాశక్తి-గుంతకల్లు

విద్యార్థుల పాఠశాలలు, కళాశాలల సమయానికి అనుగుణంగా ఆర్టీసీ బస్సులను నడపాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఓతూరు పరమేష్ డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల నుంచి వందలాది మంది పేద, మధ్య తరగతి విద్యార్థులు పట్టణంలోని పలు విద్యాసంస్థల్లో విద్యను అభ్యసిస్తున్నారన్నారు. ఈనేపథ్యంలో చాలామంది విద్యార్థులు ఆర్టీసీ బస్సులపై ఆధారపడుతున్నారన్నారు. ఈనేపథ్యంలో ఆర్టీసీ అధికారుల నిర్లక్ష్యం కారణంగా సమయానికి అనుగుణంగా బస్సులు నడవడం లేదన్నారు. ఇందుకు నిదర్శనం గుత్తి నుంచి గుంతకల్లుకు ఉదయం 7 గంటలకు ఒకబస్సు వస్తుందన్నారు. తర్వాత 8:30 గంటకు మరోబస్సు, 10:30 గంటలకు ఇంకో బస్సు ఉందన్నారు. గుత్తి నుంచి గుంతకల్లుకు సుమారుగా 120 మంది విద్యార్థులు బస్సుపాసులు తీసుకున్నారన్నారు. వారందరికీ కళాశాలలకు అనుగుణంగా బస్సులు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. కొన్ని సందర్భాల్లో బస్సుల్లో ప్రయాణికులు ఎక్కువగా ఉండటంతో డ్రైవర్లు ఆపకుండా వెళ్తున్నారన్నారు. వెంటనే సమయానికి అనుగుణంగా బస్సులు నడపడంతోపాటు ప్రతి బస్సు విద్యార్థుల వద్ద ఆపేందుకు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అనంతరం ఆర్టీసీ డిపో ఎస్‌టికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పట్టణ కార్యదర్శి వెంకటేష్, నాయకులు జాకీర్, బాలాజీ, వంశీ, వెంకీ, నవీన్, తరుణ్, విద్యార్థులు పాల్గొన్నారు.

సైలెంట్‌గా స్మార్ట్ మీటర్

మొన్న ప్రభుత్వ కార్యాలయాలు..
నేడు దుకాణాలు..రేపు ఇళ్లకూ..
ఆందోళనలో ప్రజలు

స్మార్ట్ మీటర్ బిగిస్తున్న అధికారులు

ప్రజాశక్తి-పుట్లూరు

మండలంలో సైలెంట్‌గా స్మార్ట్ మీటర్ల బిగింపు వేగవంతమైంది. మొన్న మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాలకు బిగించారు. నేడు దుకాణాలకు స్మార్ట్ మీటర్ల బిగించారు. రానున్న రోజుల్లో ఇళ్లకు కూడా స్మార్ట్ మీటర్లు బిగించనున్నారు. దీంతో ప్రజలు ఆందోళనలకు గురవుతున్నారు. ప్రస్తుతం ఓ నెల కరెంటు బిల్లు కట్టకున్నా.. వచ్చే నెల రెండు నెలల బిల్లు కలిపి కట్టేవారు. అయితే స్మార్ట్ మీటర్లు బిగిస్తే ముందుగానే రీఛార్జ్ చేసుకోవాలి. ఎప్పుడు రీఛార్జి అయిపోతే అప్పుడు కరెండు సరఫరా కూడా నిలిచిపోతుంది. ఏ అర్ధరాత్రి అపరాత్రో రీఛార్జి అయిపోతే ఆరాత్రి అంతా బిక్కుబిక్కుమంటూ కాలం గడపాల్సిందే. తద్వారా ఇళ్లలో ఉన్న పిల్లలు, వృద్ధుల పరిస్థితి దారుణంగా ఉంటుందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి స్మార్ట్ మీటర్ల ఏర్పాటు నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

సిపిఐ సీనియర్ నాయకురాలు మృతి

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్



శకుంతలమ్మ

సిపిఐ సీనియర్ నాయకురాలు శకుంతలమ్మ మంగళవారం మృతిచెందారు. విషయం తెలుసుకున్న సిపిఎం జిల్లా కార్యదర్శి వి.రాంభూపాల్, ఐద్వా రాష్ట్ర కోశాధికారి వి.సావిత్రి నగరంలోని సంగమేష్ సర్కిల్‌లో ఉన్న శకుంతలమ్మ నివాసానికి చేరుకుని ఆమె పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తర్వాత కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శకుంతలమ్మ మహిళా సమాఖ్య జిల్లా నాయకురాలుగా చేసిన పోరాటాలు ఆదర్శనీయమన్నారు. తాను నమ్మిన సిద్ధాంతం కోసం తుది వరకూ నిలిచిన శకుంతలమ్మ సేవలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమన్నారు.

అసాంఘిక కార్యకలాపాలపై నిఘా

సీఐ కౌలుట్లయ్య



ప్రజాశక్తి-శింగనమల

ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు శింగనమల సర్కిల్ పరిధిలో అసాంఘిక కార్యకలాలపై గట్టి నిఘా ఉంచి అరికట్టేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు సిఐ కౌలుట్లయ్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. శింగనమలతోపాటు గార్లదిన్నె, నార్పల పోలీసులు మట్కా, పేకాట, తదితర కార్యకలాపాలపై గట్టి నిఘా ఉంచినట్లు తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో ధూమపానం, మద్యపానం చేసినా, ప్రజాశాంతికి భంగం కలిగించినా కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. వీటితోపాటు మద్యం తాగి వాహనాలు నడిపితే కేసులు నమోదు చేసి జరిమానాలు విధిస్తామన్నారు. గ్రామాల్లో పోలీసు అధికారుల ద్వారా కొత్తచట్టాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ఇకపోతే శింగనమలలోని పశువుల యజమానులు పశువులను విచ్చలవిడిగా రోడ్లపైకి వదులుతున్నారన్నారు. తద్వారా ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతోందన్నారు. కావున ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా పశువులను రోడ్లపైకి వదలకుండా చూసుకోవాలని కోరారు.

త్వరితగతిన ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయించాలి

మున్సిపల్ ఛైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి

ప్రజాశక్తి-తాడిపత్రి



సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ ఛైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి

అర్హులైన లబ్ధిదారులు త్వరితగతిన ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసుకునేలా అవగాహన కల్పించాలని మున్సిపల్ ఛైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి సూచించారు. మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో హౌసింగ్, టిడ్కో ఇళ్లపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇళ్ల నిర్మాణాలు ఆలస్యం కావడానికి కారణాలను తెలియజేయాలన్నారు. ఇల్లు మంజూరై ఎక్కువ రోజులు కట్టుకోకుంటే మరికొంత సమయం ఇచి రద్దు చేసే అంశాన్ని పరిశీలించాలాన్నారు. తర్వాత టిడ్కో ఇళ్ల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. గత ప్రభుత్వం మారగానే చాలామంది లబ్ధిదారులను అనర్హులుగా ప్రకటించారని, డిడిలు తీసి దరఖాస్తు చేసుకున్నా ఇల్లు లేదంటున్నారని తెలిపారు. ఆర్‌డిటి కాలనీలో ఇళ్లను ఆక్రమించుకున్న వారిపై చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. త్వరలో టిడ్కో ఇళ్లను అధికారులతో కలిసి పరిశీలిస్థామన్నారు. డీడీలు కట్టి ఇల్లు రాని వారు ఉంటే మున్సిపాలిటీలోని ఛైర్మన్ ఛాంబర్‌లో అర్జీలు ఇవ్వాలన్నారు. కడప రోడ్డులో 405 మంది బీడీ కార్మికులకు ఇచ్చిన స్థలాల్లో ఇళ్లు కట్టించేందుకు హౌసింగ్ అధికారులు పరిశీలించాలన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రజాక్‌వలి, కమిషనర్ శివరామకృష్ణ, టిడ్కో ఇఇ సుధారాణి, డిఇ షబానా, హౌసింగ్ డిఇ షేక్షావలి, ఎఇ రాజశేఖర్‌రెడ్డి, మున్సిపల్, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

డిసెంబర్ వరకు ఆస్తిపన్ను చెల్లింపులకు గడువు

అనంతపురం కార్పొరేషన్ : నగర ప్రజలు 2024-2025 2వ అర్ధ సంవత్సరానికి ఎలాంటి అపరాద రుసుం లేకుండా డిసెంబర్ 31వ తేదీ వరకూ ఇంటి పన్నులు చెల్లించవచ్చని కమిషనర్ నాగరాజు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇళ్లు, ఖాళీ జాగా, నీటి పన్నులను తక్షణమే చెల్లించి నగరపాలక సంస్థ అభివృద్ధికి సహకరించాలని కోరారు. లేకుంటే చట్టరీత్యా చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు.

రైతు సేవా కేంద్రం సిబ్బందికి శిక్షణ

బ్రహ్మసముద్రం : మండలవ్యాప్తంగా పని చేసే రైతు సేవాకేంద్రాల సిబ్బందికి మంగళవారం మండల కేంద్రంలో శిక్షణఇచ్చారు. ఇందులో భాగంగా పెండింగ్ ఎస్సీ లక్ష్యాలు, ఆర్‌కెవివై, రబీ క్రాప్ బీమాకు సంబంధించిన వివరాలపై శిక్షణ ఇచ్చారు. ఈకార్యక్రమంలో ఉద్యానవన అధికారి కృష్ణతేజ, మండల ఆర్ఎస్‌కె అధికారులు పాల్గొన్నారు.

చేపల చెరువు వేలం

వేలంపాటలో పాల్గొన్న ప్రజలు

యల్లనూరు : మండల కేంద్రంలోని చెరువులో చేపలు పట్టుకునేందుకు జిల్లా ఫిషనరీస్ అధికారి పక్కీరయ్య ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రంలోని సచివాలయం-2లో వేలంపాట నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రానికి చెందిన వీరయ్య రూ.56వేలకు పాట పాడి దక్కించుకున్నారు. వేలంపాట దక్కించుకున్న వారు జూన్ 30వతేదీ వరకూ చెరువులో చేపలు పట్టుకోవచ్చన్నారు.

అందరికీ క్యాన్సర్ పరీక్షలు

నార్పల : 18ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరికీ ఇంటి వద్దనే క్యాన్సర్ పరీక్షలు నిర్వహించనున్నట్లు డాక్టర్ మహేంద్ర తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని బి.పప్పూరులో క్యాన్సర్ పరీక్షల కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇందులో భాగంగా క్యాన్సర్‌పై అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వై.మహేంద్రనాథ్, జహిరా, పర్యవేక్షకులు శ్రీరాములు, వరలక్ష్మి, చంద్రకళ, ఆశా కార్యకర్తలు లక్ష్మీనారాయణమ్మ, తులసమ్మ, సచివాలయ కార్యదర్శి శ్రీనివాసులు, సిబ్బంది పాల్గొన్నారు.

నేడు ఐటిఐ విద్యార్థులకు జాబ్‌మేళా

అనంతపురం : ఐటిఐ పూర్తి చేసిన విద్యార్థులకు నగరంలోని ప్రభుత్వ బాలుర ఐటిఐలో జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ రామమూర్తి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇన్‌స్టాలేషన్ ఆఫ్ స్మార్ట్ మీటర్ల ఉద్యోగాల కోసం బుధవారం నిర్వహించే ఇంటర్వ్యూలకు ఆసక్తి ఉన్న విద్యార్థులు హాజరుకావాలని కోరారు. పదో తరగతి, ఐటిఐ మార్కుల జాబితాలతోపాటు ఆధార్, పాన్‌కార్డు, కుల ధృవీకరణ పత్రాలు, పాస్‌ఫొటోలను తీసుకుని రావాలని సూచించారు. ఎంపికైన అభ్యర్థులకు నెలకు రూ.12వేల వేతనంతోపాటు టిఎ, డిఎ ఇవ్వనున్నట్లు తెలిపారు.

ఎరువుల దుకాణాలు తనిఖీ

ఆత్మకూరు : మండలంలోని ఎరువుల దుకాణాల్లో జిల్లా వ్యవసాయ శాఖ ఎడి లక్ష్మానాయక్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీలు చేశారు. ఇందులో భాగంగా ఆయా దుకాణాల్లో ఎరువుల ధరల పట్టిక, దుకాణానికి సంబంధించిన తర్ఫీదు పత్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా అనుమతుల్లేని ఎరువులు మందులు విక్రయిస్తున్న శ్రీసుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఫర్టిలైజర్స్, పుడమి అగ్ని మార్ట్ ఫర్టిలైజర్ దుకాణాల్లో ఎరువుల విక్రయాలను నిలుపుదల చేయించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారిణి సుచరిత, సిబ్బంది పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

పోస్టుమాస్టర్ ఆత్మహత్య

రామాంజనేయులు (పాతచిత్రం)

కళ్యాణదుర్గం రూరల్ : పురుగుల మందు తాగి పోస్టుమాస్టర్ చాకలి రామాంజనేయులు ఆత్మహత్య చేసుకున్న ఘటన మండల పరిధిలోని హులికల్లు కొండలో మంగళవారం చోటు చేసుకుంది. పోస్టుమాస్టర్ రామాంజనేయులు మూడు రోజుల క్రితం నుంచి కనిపించలేదు. దీంతో కుటుంబ సభ్యులు పట్టణ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈనేపథ్యంలో ఆత్మహత్య చేసుకున్నట్లు వెలుగులోకి రావడం విశేషం. పని ఒత్తిడి వల్లే రామాంజనేయులు ఆత్మహత్య చేసుకున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

గుత్తి : మండలంలోని శ్రీపురం గ్రామ సమీపంలో 67వ జాతీయ రహదారిపై మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇరువురుకి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. శ్రీపురం గ్రామానికి చెందిన గిడ్డయ్య, ఓబులేసు అనే ఇద్దరూ పని నిమిత్తం ద్విచక్ర వాహనంలో గుత్తికి బయలుదేరారు. గ్రామ మలుపు వద్ద జాతీయ రహదారిపై వెళుతుండగా గుంతకల్లు నుంచి గుత్తికి వస్తున్న లారీ ఢీకొంది. ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ గిడ్డయ్య, ఓబులేసు లను చికిత్స నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యుల సూచన మేరకు క్షతగాత్రులను అనంతపురం ఆస్పత్రికి తీసుకెళ్లారు.

దాడిలో వ్యక్తికి గాయాలు

పట్టణంలోని చాకలివీధిలో మంగళవారం చిన్నపాటి విషయానికి ఇద్దరు గొడవ పడ్డారు. ఈ గొడవలో వెంకటేష్‌పై రమేష్ కర్రతో దాడి చేశాడు. దీంతో తీవ్రంగా గాయపడ్డ వెంకటేష్‌ను చికిత్స నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. వైద్యుల సూచన మేరకు అతన్ని అదనపు చికిత్స కోసం అనంతపురం ఆస్పత్రికి తీసుకెళ్లారు. ఘటనపై బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

ప్రజాశక్తి
www.prajasakti.com

ప్రజాభిప్రాయం మేరకే బ్రిడ్జి పరిమాణం పెంచాలి

సిపిఎం మండల కార్యదర్శి ఎన్.లోకేష్

ప్రజాశక్తి-డి.హీరేహాల్

ప్రజల అభిప్రాయాన్ని తీసుకున్న తర్వాత వారి నిర్ణయం మేరకే మండల కేంద్రంలో జాతీయ రహదారిపై బ్రిడ్జి పరిమాణాన్ని పెంచాలని సిపిఎం మండల కార్యదర్శి ఎన్.లోకేష్ మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ప్రధానంగా బళ్లారి నుంచి బెంగళూరుకు వెళ్లే భారీ వాహనాలు మండల కేంద్రం మీదుగా వెళ్లాల్సి ఉందన్నారు. జాతీయ రహదారికి సంబంధించి మండల కేంద్రంలో రోడ్డుకు ఇరువైపులా వాహనాల రాకపోకల కోసం చేపడుతున్న బ్రిడ్జి అతి తక్కువ ఎత్తులో నిర్మించడం వల్ల భారీ వాహనాలు రావాలంటే ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు. అంతేగాకుండా బ్రిడ్జి తక్కువ ఎత్తులో నిర్మించడం వల్ల ప్రజలు, వాహనదారులు కూడా సమస్యలు ఎదుర్కొంటారన్నారు. కావున ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టి వారి నిర్ణయానికి అనుగుణంగా 60 అడుగులకు పెంచి బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని కోరారు. లేనిపక్షంలో ప్రజలతో కలిసి సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.

'ఉపాధి' కూలీల సంఖ్య పెంచాలి : ఎంపిడిఒ

ప్రజాశక్తి-పుట్లూరు

మండల వ్యాప్తంగా ఉపాధి హామీ పనులు చేసే కూలీల సంఖ్య పెంచాలని ఎంపిడిఒ అలివేలమ్మ సూచించారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎంపిడిఒ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ ప్రతి పంచాయతీలో ఉపాధి పనులు కల్పించాలన్నారు. ఇందుకోసం కూలీల సంఖ్య కూడా పెంచాల్సిన అవసరం ఉందన్నారు. అదేవిధంగా హార్టికల్చర్ పెంచాలని, మినీ గోకులాలను త్వరగా పూర్తి చేయించాలని టిఎలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎపిఒ కేశవులు టిఎలు, బీఎఫ్‌టిలు, తదితరులు పాల్గొన్నారు.

సచివాలయం తనిఖీ

మండల పరిధిలోని బాలాపురం, కోమటికుంట సచివాలయాలను ఎంపిడిఒ అలివేలమ్మ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇందులో భాగంగా ఉద్యోగుల బయోమెట్రిక్ అటెండెన్స్‌ను పరిశీలించారు. ఉదయం 10 గంటలలోపు బయోమెట్రిక్ వేయాలని సూచించారు. అలాగే ఎన్‌పిసిఐ రిపోర్టు, ఇళ్ల జియో ట్యాగింగ్ సర్వే వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు వెంకట్‌నాయుడు, గంగాదేవి, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఎయిడ్స్ నిర్మూలనే ప్రభుత్వ ధ్యేయం

రిడ్స్ ప్రాజెక్టు మేనేజర్ మహేష్

సమావేశంలో మాట్లాడుతున్న రిడ్స్ ప్రాజెక్టు మేనేజర్ మహేష్

ప్రజాశక్తి-బ్రహ్మసముద్రం

హెచ్ఐవి, ఎయిడ్స్ నిర్మూలనే ప్రభుత్వ ధ్యేయమని రిడ్స్ ప్రాజెక్ట్ మేనేజర్ మహేష్ తెలిపారు. మంగళవారం స్థానిక డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, జిల్లా ఎయిడ్స్ నివారణ, నియంత్రణ సంస్థ, రిడ్స్ కళ్యాణదుర్గం స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో హెచ్ఐవి/ఎయిడ్స్‌పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా ఎయిడ్స్ ఎలా వ్యాపిస్తుంది.. ఎలా వ్యాపించదు.. రాకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి.. వ్యాధిగ్రస్తుల పట్ల ఎలా వ్యవహరించాలనే విషయాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సౌభాగ్య, రామలక్ష్మి, రిడ్స్ సిబ్బంది వరలక్ష్మి, చంద్ర, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులు బోధనపై పట్టు సాధించాలి

బ్రహ్మసముద్రం : మండల ఉపాధ్యాయులు బోధన సామర్థ్యాలపై అధిక పట్టు సాధించాలని ఎంఇఒ ఓబుళపతి, కృష్ణానాయక్ సూచించారు. మంగళవారం మండల కేంద్రంలోనిఉన్నత పాఠశాల, పాలవెంకటాపురం ఉన్నత పాఠశాలల్లో ఎస్‌జిటి ఉపాధ్యాయులకు బోధన సామర్థ్యాల పెంపుపైకాంప్లెక్స్ సమావేశం నిర్వహించారు. ఇందులో భాగంగా పాఠశాల సముదాయాలు, అవసరమైన వనరులు, ఉపాధ్యాయుల బోధన విధానాలు, సామర్థ్యాలపై వివరించారు.

రోడ్డు మరమ్మతుల పరిశీలన

రాయదుర్గం : పట్టణంలో చేపట్టిన రోడ్డు మరమ్మతులను రాయదుర్గం పురపాలక సంఘం అధ్యక్షులు పొరాళ శిల్ప మంగళవారం పరిశీలించారు. ఇందులో భాగంగా ఆంజనేయస్వామి ఆలయం వద్ద బొమ్మనహాళ్ బళ్లారి రోడ్డు ర్యాంప్ మరమ్మతులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గుంతలు పూడ్చివేత, మరమ్మతులను నాణ్యతగా చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రెండో వార్డు వైసిపి ఇన్‌ఛార్జి పొరాళ శివ, సచివాలయ సౌకర్యాల కార్యదర్శి జబీ, తదితరులు పాల్గొన్నారు.

విరివిగా 'ఉపాధి' పనులు

నార్పల : మండల పరిధిలోని బండ్లపల్లి, సిద్ధిరాచర్ల, బొందలవాడ గ్రామాల్లో మంగళవారం చేపట్టిన ఉపాధి హామీ పనులను ఏపీడీ సలీంబాషా మంగళవారం పరిశీలించారు. ఇందులో భాగంగా ఎంత పని చేస్తున్నారు.. కూలి ఎంత పడుతోందనే విషయాలను కూలీలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఉపాధి సిబ్బందితో మాట్లాడుతూ మండలాన్ని అత్యంత కరువు మండలంగా ప్రభుత్వం ప్రకటించిందన్నారు. కావున గ్రామీణ ప్రాంతాల్లో విరివిగా ఉపాధి పనులు కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎపిడి అనూరాధ, ఎపిఒలు ఉదయ, రమేష్, రామారావు, జెఇ సంగీత, టెక్నికల్ అసిస్టెంట్ హరినాథ్‌రెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఉపాధి హామీ కూలీలు, తదితరులు పాల్గొన్నారు.

పిఎబిఆర్ కుడి కాలువ మరమ్మతులు చేపట్టాలి

రాప్తాడు : పిఎబిఆర్ కుడి కాలువ మరమ్మతులను వెంటనే చేపట్టాలని సిపిఎం ప్రాంతీయ కార్యదర్శి టి.రామాంజనేయులు డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని గొల్లపల్లి వద్ద పిఎబిఆర్ కాలువను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చేనెల 1వతేదీ నుంచి పిఎబిఆర్ కుడి కాలువకు నీరు వదులుతున్నట్లు కలెక్టర్ ప్రకటించారన్నారు. అయితే ఇంత వరకూ కాలువ మరమ్మతులను చేపట్టలేదన్నారు. దీనికితోడు చెరువులు, కుంటలు, కాలువల్లో కంపచెట్లు, వ్యర్థాలపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదన్నారు. వెంటనే కుడి కాలువ మరమ్మతులను చేపట్టి 49 చెరువులకు నీళ్లు అందేలా చూడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం ప్రాంతీయ కమిటీ సభ్యులు పోతులయ్య, వెంకట్రావు, ఆదినారాయణరెడ్డి, పోతులయ్య, తదితరులు పాల్గొన్నారు.

పామిడిని కరువు మండలంగా ప్రకటించాలి

వినతిపత్రం అందజేస్తున్న వామపక్ష నాయకులు

ప్రజాశక్తి-పామిడి

పామిడి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని వామపక్ష నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో ఎంపిడిఒ తేజోష్ణకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వామపక్ష నాయకులు అనిమిరెడ్డి, రోహం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి సహాయక చర్యలు చేపట్టాలన్నారు. ముఖ్యంగా కూలీలకు ఉపాధి హామీ పథకం కింద పనులు కల్పించాలన్నారు. ఉపాధి హామీ పథకం కింద 200 రోజులు పని దినాలు కల్పించి రోజుకు రూ.600 కూలి పడేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఆధార్ కేంద్రాలు ఏర్పాటు చేయాలి

మండల కేంద్రంలో ఆధార్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని కోరుతూ మంగళవారం స్థానిక కార్యాలయంలో తహశీల్దార్ శ్రీధర్‌మూర్తికి వినతిపత్రం అందజేశారు. పామిడిలో ఆధార్ కేంద్రం లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. కావున వెంటనే ఆధార్ కేంద్రం ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వామపక్ష పార్టీల నాయకులు మల్లేష్, నాగరాజు, బాబా ఫక్రుద్దీన్, చౌడప్ప, తదితరులు పాల్గొన్నారు.

చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

ప్రజాశక్తి-ఉరవకొండ

నేటి యువత ర్యాగింగ్, చెడు వ్యసనాలకు దూరంగా ఉండి క్రమశిక్షణతో బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని ఎస్ఐ జనార్దన్‌నాయుడు సూచించారు. మంగళవారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆర్‌ఎస్‌యు రేవలేషనరీ స్టూడెంట్ యూనియన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ర్యాగింగ్‌పై, మహిళ విద్యార్థుల సమస్యల అవగాహనపై సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తుచేసుకుని అధ్యాపకులు బోధించిన పాఠ్యాంశాలను శ్రద్ధగా వింటూ ఎప్పటికప్పుడు పూర్తిస్థాయిలో చదువుకోవాలన్నారు. కళాశాలలో మీరందరూ సోదర భావంతో మెలగాలన్నారు. సోషల్ మీడియాకు దూరంగా ఉండాలన్నారు. ఈ సమావేశంలో రేవలేషనరీ స్టూడెంట్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిరంజీవి, నాయకులు ఖాజా, వంశీ, మధు, రాముడునాయక్, పవన్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజల ఆస్తులు కార్పొరేట్లకు ధారాదత్తం

ఎపి రైతుసంఘం జిల్లా సహాయ కార్యదర్శి బిహెచ్.రాయుడు

వాల్‌పోస్టర్లు విడుదల చేస్తున్న సిఐటియు, రైతుసంఘం నాయకులు

ప్రజాశక్తి-రాయదుర్గం

దేశ ప్రజల ఆస్తులను అదాని వంటి కార్పొరేట్ కంపెనీలకు ధారాదత్తం చేసేందుకే కేంద్ర ప్రభుత్వం పూనుకుందని ఎపి రైతుసంఘం జిల్లా సహాయ కార్యదర్శి బిహెచ్.రాయుడు విమర్శించారు. ప్రధాని మోడీ కార్మిక, కర్షక, వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈనెల 26న చేపట్టనున్న మహా ప్రదర్శనలకు సంబంధించిన కరపత్రాలను మంగళవారం పట్టణంలోని ఆర్అండ్‌బి అతిథి గృహం, ఐసిడిఎస్ కార్యాలయాల వద్ద విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 90 శాతం దేశ ప్రజల ఆస్తులను ఆదాని వంటి కార్పోరేట్ కంపెనీలకు తాకట్టు పెట్టేందుకు మోదీ ప్రభుత్వం కంకణం కట్టుకుందన్నారు. ఎన్నికల సందర్భంలో దేశానికి కాపలా ఉంటానని చెప్పి మోదీ దేశ ఆదాయం పెరుగుతున్నా అప్పులు ఎందుకు చేస్తున్నారని ప్రశ్నించారు. మరోవైపు ప్రజల ఆస్తిగా చెప్పుకుంటున్న కేంద్ర ప్రభుత్వ సంస్థలను కార్పొరేట్లకు అప్పగించేందుకు కుట్రలు చేస్తున్నారన్నారు. ఇందులో భాగమే ఎల్ఐసి దివాలా అన్నారు. దీనికితోడు గ్యాస్, పెట్రోల్, డీజిల్, నిత్యావసర వస్తువుల ధరలు పెంచి ప్రజలపై మోయలేని భారాలను మోపారన్నారు. బడా పారిశ్రామికవేత్తలకు అనుకూలంగా కార్మిక చట్టాలను సవరిస్తున్నారన్నారు. ఉద్యోగులు, స్కీం వర్కర్లకు కనీస వేతనం 26 వేలు ఇవ్వాలన్నారు. వీటితోపాటు కార్మిక చట్టాలను కాపాడాలన్నారు. అలాగే రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని, ఉపాధి హామీ పథకానికి నిధుల పెంచి కూలీకి రోజుకు రు.600 కూలి పడేలా చేసి 200 రోజులు పని దినాలు కల్పించాలని డిమాండ్ చేశారు. వెనుకబడిన రాయలసీమలో ఖనిజ సంపద ఆధారిత పరిశ్రమలు, ఉపాధి పెంచే మార్గాలపై చర్యలు తీసుకోవాలన్నారు. స్మార్ట్ మీటర్ల ఏర్పాటును ఉపసంహరించుకోవాలన్నారు. రైతులకు వందశాతం సబ్సిడీతో డ్రిప్పు, స్ప్రింక్లర్లను అందజేయాలన్నారు. ఆయా సమస్యల పరిష్కారానికే ఈనెల 26న జిల్లాకేంద్రాలతోపాటు రెవెన్యూ డివిజన్ కేంద్రాల్లో ఆందోళనలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు మధు, తిమ్మరాజు, అంజి, శంకర్, నాగరాజు, ఉమేష్ , తిప్పే స్వామి మరియు అంగన్వాడి వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

బాలికల సంరక్షణే ధ్యేయం

స్త్రీ శిశు సంక్షేమ శాఖ రీజినల్ జాయింట్ డైరెక్టర్ రోహిణి

మాట్లాడుతున్న స్త్రీ శిశు సంక్షేమ శాఖ రీజినల్ జాయింట్ డైరెక్టర్ రోహిణి

ప్రజాశక్తి-నార్పల

వేధింపుల నుంచి బాలికలను రక్షించడమే తమ ధ్యేయమని స్త్రీ, శిశు సంక్షేమ శాఖ రీజినల్ జాయింట్ డైరెక్టర్ రోహిణి తెలిపారు. బాలల హక్కుల వారోత్సవాలు, దత్తత మాసాన్ని పురస్కరించుకుని మంగళవారం సిడిపిఒ భారతి అధ్యక్షతన మండలంలోని ఎంజెపి ఎపి బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలిక పాఠశాల, బాలికల సంక్షేమ హాస్టళ్లలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా 'బాలికలు బాల్య వివాహాలను ఎలా ఎదుర్కోవాలి.. దుష్టశక్తులు, అల్లరిమూకల నుంచి తమను తాము ఎలా రక్షించుకోవాలి' అనే అంశాలపై వివరించారు. వీటితోపాటు ఇటీవల జరిగిన వాస్తవ ఘటనలు, కిచెన్ గార్డెన్ ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కిచెన్ గార్డెన్‌ను మెయింటైన్ చేస్తూ వేస్టేజీతో వర్మీకంపోస్ట్ తయారు చేసి మొక్కలకు అందించాలని సూచించారు. తద్వారా కూరగాయలు, ఆకుకూరలను మనమే పండించుకోవచ్చన్నారు. ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీదేవి మాట్లాడుతూ ప్రతి బాలిక లక్ష్యాన్ని ఎంచుకుని సాధనకు ముందడుగు వేయాలన్నారు. లక్ష్యసాధనలో వచ్చే అడ్డంకులను ఎవరైతే అధిగమిస్తారో.. వారే లక్ష్యాన్ని చేరుకుంటారని సూచించారు. సిడిపిఒ భారతి మాట్లాడుతూ తాము చదువుకునే కాలంలో కనీస మౌలిక వసతులు లేకున్నా కష్టపడి చదుకుని ఈ స్థాయికి వచ్చామన్నారు. కావున ప్రతి విద్యార్థిని బాగా చదువుకుని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సూచించారు. అనంతరం ఆటల పోటీల విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ పిఎంకె సంగీతకుమారి, జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ మంజునాథ్, చైల్డ్ హెల్ప్‌లైన్ జిల్లా కోఆర్డినేటర్ కృష్ణమాచారి, సూపర్‌వైజర్లు సునాలిని, మధుమాలిని, ప్రొటెక్షన్ ఆఫీసర్ చంద్రకళ, లీగల్ ఆఫీసర్ సంధ్యారాణి, కౌన్సిలర్ సంధ్య, సోషల్ వర్కర్లు వసంతలక్ష్మి, వెంకట్‌కుమార్, ఓఆర్‌డబ్ల్యు రమాదేవి, చైల్డ్ హెల్ప్‌లైన్ సిబ్బంది కేస్ వర్కర్ ఇర్ఫాన్, విద్యార్థులు పాల్గొన్నారు.

గిరిజన పాఠశాలల్లో సమస్యలు పరిష్కరించాలి

మాట్లాడుతున్న హరిత దివ్యాంగుల సేవాసమితి రాష్ట్ర అధ్యక్షుడు బి.మోహన్‌నాయక్

ప్రజాశక్తి-గుత్తి

మండలంలోని సేవాఘడ్‌లో ఉన్న ప్రభుత్వ గిరిజన బాలుర పాఠశాలల్లో సమస్యలను పరిష్కరించాలని హరిత దివ్యాంగుల సేవాసమితి రాష్ట్ర అధ్యక్షుడు బి.మోహన్‌నాయక్ డిమాండ్ చేశారు. మంగళవారం పాఠశాలలోని విద్యార్థులతో సమావేశమై సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంట్రాక్టు ఉపాధ్యాయులకు వేతనాలు రాకపోవటంతో సమ్మెలో ఉన్నారన్నారు. ఉపాధ్యాయుల కొరతతో పాఠ్యాంశాలు బోధించేవారు లేక విద్యార్థుల భవిష్యత్తు నాశనమయ్యే పరిస్థితి నెలకొందన్నారు. రెగ్యులర్ ఉపాధ్యాయులకు జీతాలు రాలేదన్నారు. ఎన్ని ప్రభుత్వాలు మారినా గిరిజన పాఠశాలకు నిధుల కేటాయించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ స్పందించి నిధులు కేటాయించి, ఉపాధ్యాయులకు వేతనాలు చెల్లించాలన్నారు. లేనిపక్షంలో విద్యార్థి సంఘాలతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాము, శ్రీను, భాస్కర్, అశోక్, మణి, రామకష్ణ, చంద్రశేఖర్ నాయక్, అంజినాయక్, ధరణి కుమార్, మనోజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణదుర్గం : పట్టణంలోని మారంపల్లి కాలనీలో ఉన్న ట్రైబల్ గురుకుల పాఠశాలలో సమస్యలు పరిష్కరించాలని హరిత దివ్యాంగుల సేవాసమితి రాష్ట్ర అధ్యక్షులు మోహన్‌నాయక్ డిమాండ్ చేశారు. ఈమేరకు మంగళవారం పాఠశాల వద్ద విద్యార్థులతో కలిసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురుకుల పాఠశాలల్లో కొన్నేళ్లుగా సమస్యలు పరిష్కరించడంలో ఇటు పాలకులు అటు ప్రజాప్రతినిధులు పూర్తిగా విఫలమయ్యారన్నారు. ఆయా సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 21న పెద్దఎత్తున ఆందోళనలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజశేఖర్, మణికంఠ, చంద్రశేఖర్, మనోజ్‌కుమార్, రామాంజనేయ, కంచి నిరంజన్, తదితరులు పాల్గొన్నారు.

విధిగా రక్తదానం చేయాలి

జిల్లా సహకార బ్యాంకు అధికారిణి అరుణకుమారి

రక్తదానం చేస్తున్న యువకులు

ప్రజాశక్తి-అనంతపురం

ప్రతిఒక్కరూ రక్తదానం విధిగా చేయాలని జిల్లా సహకార బ్యాంకు అధికారిణి అరుణకుమారి పిలుపునిచ్చారు. అర్బన్‌బ్యాంకు ఆధ్వర్యంలో జాతీయ సహకార వారోత్సవాల్లో మంగళవారం స్థానిక బ్యాంకు ప్రాంగణంలో ఛైర్మన్ జెఎల్ మురళి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా 'వ్యవస్థలో మహిళలు, యువత పాత్ర' అనే అంశంపై ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ రక్తదానం చేయడం వల్ల మరొకరి ప్రాణం నిలబడుతుందన్నారు. స్వాతంత్ర్యానికి పూర్వమే దేశంలో సహకార వ్యవస్థ ఏర్పాటైందన్నారు. తర్వాత దేశ మొట్టమొదటి ప్రధానమంత్రి పండిట్ జవహరాల్ నెహ్రూ పంచవర్ష ప్రణాళికల ద్వారా మరింత బలోపేతం చేశారన్నారు. ఆయన జయంతిని పురస్కరించుకుని నవంబర్ 14 నుంచి వారంరోజులపాటు సహకార ఉత్సవాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రైనింగ్ బి.శ్రీనివాసులు, సహకార విద్యాశాఖ అధికారి ఎంబి మురళీధర్, బ్యాంకు సిఇఒ ఎం.విజయభాస్కర్, వైస్‌ఛైర్మన్ జె.వెంకటాద్రి, పాలకవర్గ సభ్యులు రమణయ్య, కృష్ణకుమార్, ఆర్.భాస్కర్, చింతా భాస్కర్, బ్యాంకు మేనేజర్లు, సిబ్బంది, వాటాదారులు, ఖాతాదారులు పాల్గొన్నారు.

కంది, ఆముదం పంటల్లో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

అనంతపురం ఏడిఏ ఎం.రవి

రైతులతో మాట్లాడుతున్న ఏడిఏ రవి

ప్రజాశక్తి-అనంతపురం

కంది, ఆముదం పంటల్లో రైతులు సస్యరక్షణ చర్యలు చేపట్టాలని అనంతపురం వ్యవసాయ డివిజన్ ఏడిఏ ఎం.రవి సూచించారు. మంగళవారం కురుగుంట, సజ్జలకాలువ గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంది, ఆముదం, శనగ పంటలను ఆశించే పురుగులు, తెగుళ్లను గుర్తించి నివారణకు చర్యలు తీసుకోవాలన్నారు. ఉద్యానవన శాఖ విస్తరణాధికారి రామాంజనేయులు తన శాఖలో ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారిణి జె.శశికళ, వ్యవసాయ విస్తరణా అధికారి బి.మురళీకృష్ణ, రైతు సేవాకేంద్రం సహాయకులు సంధ్య, టిడిపి నాయకులు నారాయణస్వామి, నారాయణ, ఓబుళపతి, ఓబులేసు, జయరామ్‌నాయుడు, వెంకటేష్, సాయి, పరమేష్, రాముడు, పూజారి నారాయణ, తిరుపతినాయుడు పాల్గొన్నారు.

ఆత్మకూరు : మండల పరిధిలోని పంపనూరు, ముట్టాల గ్రామాల్లో వ్యవసాయ శాఖ అధికారులు మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా వ్యవసాయ శాఖ ద్వారా అమలవుతున్న పథకాలపై రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి జి.సుచరిత, ఎఇఒ సుజిత, హార్టికల్చర్ హెచ్ఇఒ శ్రీనివాసులు, బీమా ఎఫ్‌సిఒ కృష్ణమూర్తి, ఆర్ఎస్‌కె సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలపై అవగాహన

ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థినులు

ఉరవకొండ : పిసిపిఎన్‌డిటి చట్టంతోపాటు బాల్య వివాహాలపై మండల పరిధిలోని మోపిడి ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాలలో మంగళవారం అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర హెల్త్ ఎడ్యుకేటర్ ఎస్ఎండి షఫీ, హెల్త్ సూపర్‌వైజర్ శేఖర్ కలిసి లింగనిర్ధారణ పరీక్షలు, భ్రూణహత్యలు, బాల్యవివాహాల వల్ల దుష్పరిణామాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వాలేనాయక్, ఏఎన్ఎం అనూషా, ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు కంటి పరీక్షలు

యాడికి : మండల పరిధిలోని నగరూరు జిల్లా పరిషత్ పాఠశాల, వేములపాడు ఎంపియుపి పాఠశాలల్లో విద్యార్థులకు మంగళవారం కంటి పరీక్షలు నిర్వహించారు. దాదాపు 183 మందికి పరీక్షలు నిర్వహించగా 11 మందికి కంటి అద్దాలు అవసరం ఉన్నట్లు గుర్తించారు. త్వరలోనే ఉచితంగా అద్దాలు పంపిణీ చేయనున్నట్లు తాడిపత్రి డివిజన్ జిపిఎంఒఒ మధుసూదనరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై.కుళ్ళాయప్ప, వై.శ్రీనివాసులు, బేబీ శారద, వేములపాడు ప్రధానోపాధ్యాయురాలు గాయత్రి, ఉపాధ్యాయులు గోవర్ధనగిరి, తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల జియో ట్యాగింగ్ వేగవంతం చేయాలి

ఉరవకొండ : ఇళ్ల జియో టాకింగ్‌తోపాటు ఎన్‌పిసిఐ పనులను వేగవంతం చేయాలని గుంతకల్లు డివిజినల్ అధికారిణి విజయలక్ష్మి సూచించారు. మంగళవారం పట్టణంలో చేపట్టిన హౌస్‌హోల్డ్ జియోట్యాగింగ్‌ను పరిశీలించారు. అనంతరం ఉరవకొండ ఎంపిడిఒ కార్యాలయంలో ఉరవకొండ, వజ్రకరూరు మండలాల పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష నిర్వహించారు. ఇందులో భాగంగా సచివాలయ సిబ్బంది హాజరు, జియోట్యాగింగ్, ఎన్‌పిసిఐ పురోగతి వివరాలను అడిగి తెలుసుకున్నారు. వీలైనంత త్వరగా ఈ ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ రవిప్రసాద్, ఇన్‌ఛార్జి ఇఒఆర్‌డి గౌస్‌సాహెబ్, తదితరులు పాల్గొన్నారు.

గుమ్మేపల్లిలో 'స్వచ్ఛత'

శింగనమల : మండలంలోని గుమ్మేపల్లి పంచాయతీలో సర్పంచి దేగల లలితమ్మ, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి దేగల కృష్ణమూర్తి ఆధ్వర్యంలో మంగళవారం స్వచ్ఛత కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా మురికాలువలు, ఖాళీ ప్రదేశాల్లో బ్లీచింగ్ పౌడర్ జల్లారు. తర్వాత డ్రెయినేజీలను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ప్రజలు చెత్తాచెదారాన్ని ఎక్కడపడితే అక్కడ వేయరాదన్నారు. ప్రతి ఒక్కరూ పరిశుభ్రత పాటించి గ్రామ అభివృద్ధికి సహకరించాలని కోరారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

బ్రహ్మసముద్రం : ఇటీవల గుండపోటుతో మృతిచెందిన మండల పరిధిలోని పోలేపల్లి గ్రామానికి చెందిన మార్క్ కుటుంబ సభ్యులకు టిడిపి నాయకులు మంగళవారం ఆర్థికసాయం అందజేశారు. ఇందులో భాగంగా టిడిపి మండల కన్వీనర్ పాలబండ శ్రీరాములు రూ.5వేలు, నాయకులు కురుమల్లి, వంటమాస్టర్ మల్లికార్జున ఒక్కొక్కరు రూ.వెయ్యి చొప్పున బాధిత కుటుంబ సభ్యులకు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మంజుల వన్నూరుస్వామి, క్లస్టర్ ఇన్‌ఛార్జిలు ఓబులేష్, నాగరాజు, నాయకులు రామచంద్రప్ప, ఆంజనేయులు, వన్నూరుస్వామి, కొల్లు తిప్పేస్వామి, ఆర్ఎంపి తిప్పేస్వామి, అయ్యేనెల్లి చిక్కన్న, బొజ్జన్న, పులుకుంట తిప్పేస్వామి, తదితరులు పాల్గొన్నారు.

లింగ వివక్ష నిర్మూలనే లక్ష్యం

కార్యక్రమంలో మాట్లాడుతున్న వక్తలు

బుక్కరాయసముద్రం : లింగ వివక్ష నిర్మూలనే ప్రతి ఒక్కరి లక్ష్యంగా ఉండాలని డాక్టర్ ఆర్.వినోద్‌కుమార్, ఆరోగ్య విద్య బోధకురాలు మాహే పర్వీన్ సూచించారు. మంగళవారం మండలంలోని కొర్రపాడు గురుకుల పాఠశాలలో లింగ వివక్ష నిర్మూలనపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాలికలందరూ సంపూర్ణ ఆరోగ్యంతో ఉన్నతమైన చదువులు చదివి ఉద్యోగం సాధించాలన్నారు. 18ఏళ్లు నిండిన తర్వాతనే వివాహాలు చేయాలన్నారు. సమాజంలో ఆడపిల్లలు, మగపిల్లలు సమానమే అన్నారు. ఎవరైనా వివక్ష చూపితే జైలుశిక్ష తప్పదని హెచ్చరించారు. కాగా ప్రతి ఒక్కరూ పరిశుభ్రత పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఒ టి.మోహన్‌బాబు, హెచ్ఇ పర్వీన్, ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి, సూపర్‌వైజర్ కేసవయ్య, ఆరోగ్య కార్యకర్త రాజేంద్రప్రసాద్, ఎఎన్ఎం రామలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

పశుగణన సర్వే వేగవంతం చేయాలి

బెలుగుప్ప : మండలంలో పశుగణన సర్వే వేగవంతం చేయాలని డివిజనల్ సంయుక్త సంచాలకులు డాక్టర్ వెంకటేశ్వర్లు సూచించారు. మంగళవారం మండలంలోని హనిమిరెడ్డిపల్లి గ్రామంలో చేపట్టిన పశు గణన సర్వేను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశు సంపద వివరాలను సేకరించడం ద్వారా ప్రభుత్వానికి వివిధ పథకాల రూపకల్పన సులభం అవుతుందన్నారు. కావున సర్వే సిబ్బందికి ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రమేష్, పశుసంవర్ధక సిబ్బంది పాల్గొన్నారు.

యాంటీబయాటిక్స్‌తో అనర్థాలు

కళ్యాణదుర్గం రూరల్ : అత్యధిక మోతాదులో యాంటీబయాటిక్స్ వాడటం ద్వారా అనార్థాలకు దారితీస్తుందని ఆర్డీటీ డైరెక్టర్ డాక్టర్ రవి సూచించారు. ఈమేరకు మంగళవారం పట్టనంలోని ఆర్డీటీ ఆసుపత్రి నుంచి టి సర్కిల్ వరకూ ర్యాలీ నిర్వహించి యాంటీ బయాటిక్స్ వాడటం వల్ల కలిగే అనార్థాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి చిన్న అనారోగ్యానికీ యాంటీబయాటిక్ వాడడం అత్యంత ప్రమాదకరం అన్నారు. తద్వారా మనిషిలో వ్యాధి నిరోధక శక్తి తగ్గిపోతుందన్నారు. కావున వైద్యుల సూచన మేరకే యాంటీబయాటిక్స్ వాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చిన్నపిల్లల డాక్టర్ ఎండి అశోక్, ఆర్డీటీ వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రధానోపాధ్యాయుల సీనియార్టీ జాబితాను సరిచేయాలి

అనంతపురం కలెక్టరేట్ : అనంతపురం నగరపాలక సంస్థ పరిధిలోని ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయుల సీనియార్టీ లిస్టులో తప్పిదాలను సవరించి అర్హులకు అవకాశం కల్పించాలని ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్‌సి.రాజుద్దీన్ కోరారు. ఈమేరకు మంగళవారం స్థానిక కార్యాలయంలో డిఇఒ ప్రసాద్‌బాబును కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఎన్.ఓబులేసు, రాష్ట్ర కౌన్సిలర్ వెంకటరమణ, పట్నం శ్రీనివాసులు, జిల్లా ఆడిట్ కన్వీనర్ వన్నప్ప, నాయకులు సాయప్ప, రవీంద్ర, తిరుపాలు, సుహేల్, తదితరులు పాల్గొన్నారు.

21న ఇంటర్వ్యూలు

అనంతపురం : ఉమ్మడి అనంతపురం జిల్లాలోని సాంఘిక సంక్షేమ, డాక్టర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలు, కళాశాలలో ఖాళీగా ఉన్న టీచర్, జూనియర్ లెక్చరర్ల పోస్టుల భర్తీకి తాత్కాలిక ప్రాతిపదికన, పార్ట్‌టైమ్ ఉద్యోగాలకు ఈనెల 21న ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు ఎపి సాంఘిక సంక్షేమ గురుకుల సమన్వయ అధికారిణి ఉదయశ్రీ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలోని తిమ్మాపురం, ఉరవకొండ, కురుగుట, అమరాపురం, గుత్తి, హిందూపురం, గురుకుల పాఠశాలల్లో ఉపాధ్యాయ, జూనియర్ లెక్చరర్ల పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. అర్హత కలిగిన అభ్యర్థులు ఒరిజినల్ సర్టిఫికెట్లతో ఈనెల 21న ఉదయం 10 గంటలకు కురుగుంట జెసి పాఠశాలలో ఇంటర్వ్యూలకు హాజరుకావాలని కోరారు.

వేదవతి నదిపై తాత్కాలిక రోడ్డు హర్షణీయం

బొమ్మనహాల్ : మండలంలోని కళ్లు దేవనహళ్లి గ్రామం వద్ద వేదవతి నదిపై రూ.47లక్షలతో తాత్కాలికంగా రోడ్డు నిరామణం చేయడం హర్షణీయమని వైస్ ఎంపిపి కొట్టాలపల్లి రమేష్ హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం కల్వర్టు వద్ద విలేకరులతో మాట్లాడుతూ రెండు మాసాల క్రితం కురిసిన భారీ వర్షాలకు కల్వర్టులు పూర్తిగా కొట్టుకుపోయిందన్నారు. దీంతో రెండు నియోజకవర్గాలకు రాకపోకలు ఆగిపోయాయన్నారు. విషయాన్ని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు దృష్టికి తీసుకెళ్లడంతో వెంటనే నిధులు విడుదల చేసి తాత్కాలిక రోడ్డు నిర్మాణానికి చర్యలు చేపట్టారన్నారు. ఇందుకు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

ఎంపి అంబికాను కలిసిన వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్

అనంతపురం రూరల్ : అనంతపురం ఎంపి అంబికా లక్ష్మీనారాయణను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ అంకే ఈశ్వరయ్య మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ పదవి వచ్చేందుకు సహకరించినందుకు బొకే అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. తర్వాత శాలువా కలిప్ప సన్మానించారు.

ఎస్ఐకు సన్మానం

ఎస్ఐను సన్మానిస్తున్న నాయకులు

బ్రహ్మసముద్రం : ఇటీవల బాధ్యతలు స్వీకరించిన ఎస్ఐ నరేంద్రకుమార్‌ను మండల టిడిపి, జనసేన నాయకులు మంగళవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బొకేలు అందజేసి శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాలబండ్ల శ్రీరాములు, లోకేష్, గోపాల్, తిరుమలేశు, ఈరన్న, తిప్పయ్య, జనసేన నాయకులు విహెచ్.రాయుడు, ఎరడికెర క్యాతన్న, రాజావలి, బుడిమేపల్లి తిమ్మరాజు, కాలవ ధనంజయ, ముద్దలాపురం రామాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌పిసిఐ లింక్ మేళా

ప్రజాశక్తి-నార్పల

పోస్టల్ విభాగం ఆధ్వర్యంలో మంగళవారం మండల పరిధిలోని బొందలవాడ సచివాలయం ఆవరణలో ఎన్‌పిసిఐ లింక్ మేళా నిర్వహించారు. ప్రభుత్వ పథకాల నగదు అకౌంట్లలో పడటానికి ఎన్‌పిసిఐ లింక్ చాలా అవసరం. ఈనేపథ్యంలో ఎన్‌పిసిఐ లింక్ కాని లబ్ధిదారులు చాలా ఇబ్బందులు ఎదుర్కొనేవారు. వారి ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని సర్పంచి ఆలం శిరీషా పోస్టల్ అధికారులతో మాట్లాడి ప్రత్యేక మేళా ఏర్పాటు చేశారు. దీంతో చాలామంది ఎన్‌పిసిఐ లింక్ చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి శ్రీనివాసులు, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.